మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
రాజన్న సిరిసిల్ల | సోమవారం | 15.06.2026 | సంపుటి : 01 | సంచిక : 160 | పేజీలు : 12 | వెల : 2/-
RAJANNA SIRICILLA | MONDAY | 15.06.2026 | Volume : 01 | Issue :160 | Pages : 12 | Cost : 2/-




## శుభకార్యానికి వెళ్లొస్తూ..
# మృత్యు ఒడిలోకి...

**కృష్ణా నదిలో పడవ బోల్తా : నలుగురు దుర్మరణం ఆరుగుర్ని రక్షించిన గ్రామస్తులు**



**హైదరాబాద్, జూన్ 14:** ఎపిలోని పల్నాడు జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆదివారం జిల్లాలోని కోనూరు గ్రామ సమీపంలో కృష్ణా నదిలో ప్రయాణికులతో వెళ్తున్న ఒక పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు నదిలో గల్లంతవగా, స్థానికులు,

మిగతా2లో...

# వర్షం వస్తే రోడ్లపై ఉండాల్సిందే...
## - అవసరమైతే నేనూ వస్తా...

**ఉన్నతస్థాయి సమీక్షలో అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్**
**జూన్ 1న చెప్పినా... నిర్లక్ష్యంగా వ్యవహరించారు**
**మరోసారి అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు**
**ఇప్పటికైనా వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**వ్యవసాయ శాఖ అధికారులు సన్నద్ధం కావాలి**
**విత్తనాలు, యూరియా పంపిణీపై దృష్టి సారించాలని ఆదేశం**



**హైదరాబాద్, జూన్ 14:** 'వర్షాకాలం నేపథ్యంలో ఈనెల 1న నేను సమీక్ష నిర్వహించా. అనేక సూచనలు చేశా. అయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దాంతో ఈనెల 9న వర్షం వచ్చిన సమయంలో మున్సిపల్, పోలీసు అధికారుల మధ్య సమన్వ యం లోపించింది. ఈ పరిస్థితికి గల కారణాలను విశ్లేషించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి...' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. మరోసారి ఇలాంటి పరిస్థితి వస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. వర్షాలు వచ్చినప్పుడు అధికారులు, పోలీసులు అందరూ రోడ్లపైనే ఉండాలని ఆదేశించారు. అవసరమైతే తానూ వస్తానని తెలిపారు.

వర్షాలు పడినప్పుడు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుం డా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. మిగతా2లో...

## నన్ను తరిమి కొట్టే వ్యక్తి ఈ గడ్డ మీద
# పుట్టలేదు : కిషన్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 14:** మెట్రో రైల్ కి కేంద్రం నిధులు ఇస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మెట్రోకి నిధులు ఇవ్వకపోతే మేము రాజీనామా చేస్తామని, హామీలు అమలు చేయని మీరు రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నన్ను తరిమికొడతానని సిఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, నేను బిఆర్ఎస్ కార్యకర్తని కాదని.. బిజెపి కార్యకర్తనని తెలియజేశారు. నన్ను అడ్డుకునే

మిగతా2లో...

## సింగరేణిపై డేగ కన్ను వేస్తే
# ఊరుకోం..

● కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే క్షమించం రాజకీయ స్వార్థం కోసం ప్రతిష్టను దెబ్బతీయొద్దు ● దోపిడీదారులకు సింగరేణిలో ఎలాంటి స్థానం లేదు : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**నస్పూర్, జూన్ 14:** సింగరేణి కార్మికుల శ్రమను, వారి ఆత్మగౌరవాన్ని తక్కువ చేసి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు తమ రాజకీయ స్వార్థం కోసం సింగరేణి సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను మంత్రి శ్రీధర్‌బాబు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, సింగరేణి

మిగతా2లో...

## రెండున్నరేండ్ల రేవంత్ రెడ్డి పాలన
# అట్టర్ ఫ్లాప్

**అక్రమాలను అధిష్ఠానానికి చెప్పినందుకే మీనాక్షిపై కేసు**
**త్వరలో ఖైరతాబాద్ అసెంబ్లీకి ఉప ఎన్నిక : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్, జూన్ 14:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రెండున్నరేండ్ల పాలన అట్టర్ ఫ్లాపని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చేస్తున్న అవినీతి, అక్రమా లను పార్టీ అధిష్టానానికి చెప్పినందుకే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి

మిగతా2లో...



## తెలంగాణలో రాబోవు 3,4 రోజులు వర్షాలు..

**హైదరాబాద్, జూన్ 14:**రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలే... కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం 3040 కి.మీ ఈదురుగాలులు వీచే ఛాన్స్.. 18, 19.20

మిగతా2లో...

## హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం
# 'మూసీ'

**నగర ఆత్మ 'సాలార్ జంగ్ మ్యూజియం': 75వ వార్షికోత్సవంలో భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, జూన్ 14:** ఏదైనా ఒక నగరం కొన్ని సంస్థలను నిర్మిస్తే, మరికొన్ని సంస్థలు ఆ నగర ఆత్మను నిర్మిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సాలార్ జంగ్ మ్యూజియం హైదరాబాద్ ఆత్మకు ప్రతిరూపమని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సాలార్ జంగ్ మ్యూజియం 75వ వసంతాల వేడుకలతోపాటు, మీర్ యూసుఫ్ అలీఖాన్ (సలార్ జంగ్–3) 137వ జయంతి ఉత్సవాల్లో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచాన్ని ఒడిసిపట్టిన మహోన్నత వ్యక్తి సాలార్ జంగ్–3 అని గుర్తు చేశారు. 'సాధారణంగా మనం మన కళ్ళజోడు, మొబైల్ ఫోన్, కార్ కీస్ లాంటి చిన్న వస్తువులనే మర్చిపోతుంటాం. కానీ సాలార్ జంగ్–3 ఏకంగా ప్రపంచ నాగరికతలనే భద్రపరిచారు. 43 వేల కళాఖండాలను సేకరించారు. అదీ కళలపై ఆయనకున్న అపారమైన భక్తి. ప్రపంచంలోని అరుదైన సౌందర్యాన్ని, చరిత్రను తన సొంత నిధుల నుంచి సేకరించారు. వాటన్నింటినీ ప్రజల ఆస్తిగా మార్చారు. ఈ మ్యూజియంలో హిందువుల కాంస్య విగ్రహాలు, పవిత్ర ఖురాన్ ప్రతిమలు, క్రైస్తవ మడోన్నా శిల్పాలు, బౌద్ధ కళాఖండాలు ఒకే చోట కొలువై ఉన్నాయి.విష్ణుమూర్తి దశావతారాలు, ఖురాన్ శ్లోకాలు కలిసి ఉన్న ఆచార వస్తువులు ఇక్కడి ప్రత్యేకత. ఇది లౌకికత్వానికి సజీవ సాక్ష్యం. ఇదే దక్కన్ గంగా–జమునా తెహజీబ్' అని గుర్తు చేశారు. మ్యూజియం పక్కనే ప్రవహించే మూసీ నది అంటే హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం అని మిగతా2లో...

# సిఎం రేవంత్ కీలక నిర్ణయం..

**విద్యార్థులకు నాణ్యమైన సామగ్రితో కూడిన కిట్**

**హైదరాబాద్, జూన్ 14:** రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన సామగ్రితో కూడిన కిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోంది. ఇందులో యూనిఫాంతో పాటు తెల్లని బూట్లు, తెల్లని సాక్సులు ఉంటాయి. గతంలో బిసి గురుకులాల్లోని విద్యార్థులకు మాత్రమే బూట్లు ఇచ్చేవారు. ఈ దఫా అన్ని రకాల యాజమాన్యాల్లోని విద్యార్థులకు బూట్లను రాష్ట్ర ప్రభుత్వం



మిగతా2లో...

## రేవంత్ సర్కార్ సహకరిస్తున్నందునే కేంద్రం నుంచి నిధులు: బండి



2లో

## వర్షం వస్తే రోడ్లపై ఉండాల్సిందే...

(మొదటి పేజీ తరువాయి)

వర్షాకాల సన్నద్ధతపై ఆదివారం హైదరాబాద్ లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కోర్ అర్బన్ రీజియన్‌లో వర్షం కారణంగా ఈనెల 9న ఏర్పడిన పరిస్థితులపై ఆరా తీశారు. సైబరాబాద్ తోపాటు అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్‌జామ్ కావడంతో నగరవాసులు ఇబ్బందులు పడ్డారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ మున్సిపల్, పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తం కాలేదన్నారు. ఆ శాఖ సూచనల మేరకు వర్షాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షం పడిన సమయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైడ్రా, ట్రాఫిక్, జలమండలి సిబ్బందితో పాటు సివిల్ పోలీసులు కూడా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాల్సిందేనన్నారు. పోలీసు కమిషనర్ నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు అందరూ రోడ్లపైకి రావాల్సిందేనని తేల్చిచెప్పారు. అవసరమైతే తానూ రోడ్డుపైకి వస్తానని చెప్పారు. వర్షం కారణంగా ట్రాఫిక్ జామ్ అయితే ఇకపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ విభాగంలోని ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డీజీపీకి సూచించారు. మానవ తప్పిదాల వల్ల సమస్యలు తలెత్తితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని హెచ్చరించారు. వర్షాల సమయంలో ఏర్పడే వాటర్ లాగింగ్ పాయింట్లు, బ్లాక్ స్పాట్లు, ట్రాఫిక్ జామ్ అయ్యే ప్రాంతాల డేటా ఆధారంగా అధికారులు సన్నద్ధం కావాలని సూచించారు. వర్షం కారణంగా పలు చోట్ల చెట్లు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ పునరుద్ధరణ వెంటనే జరగాలని సూచించారు. అవసరమైన చోట్ల మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. వర్షం సమయంలో విద్యుత్ సిబ్బంది అంతా క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల వద్ద పటిష్ట చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. మాన్యువల్ ప్రకారం ప్రాజెక్టుల నిర్వహణ ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రాజెక్టుల వద్ద సంబంధిత ఇంజినీర్లు తప్పనిసరిగా స్థానికంగా ఉండాలని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ప్రాజెక్టులను వదిలి వెళ్లే ఇంజినీర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ కార్యదర్శిని ఆదేశించారు. ప్రాజెక్టుల గేట్ల మరమ్మతులు, నిర్వహణకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాకు సూచించారు. **విత్తనాలు, యూరియా పంపిణీపై దృష్టి సారించాలి** వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యంగా విత్తనాలు, యూరియా పంపిణీపై దృష్టి సారించాలన్నారు. రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీ చేయాలని ఆదేశించారు. యూరియా స్టాక్ , పంపిణీ కోసం స్థానిక వ్యవసాయ అధికారిని బాధ్యుడిగా నియమించడంతో పాటు రెవెన్యూ సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. సన్న వడ్ల కోసం వ్యవసాయ శాఖ ప్రకటించిన ఎనిమిది రకాల విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. **తాగునీరు కలుషితం కాకుండా చూడాలి** వర్షాల కారణంగా తాగునీరు కలుషితం కాకుండా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు.

గతంలో తాగునీటి కాలుషితం కారణంగా జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు నిర్వహించాలని జలమండలి అధికారులను ఆదేశించారు.

## సింగరేణిపై డేగ కన్ను వేస్తే ఊరుకోం..

(మొదటి పేజీ తరువాయి)

సీ అండ్ ఎండీ బుద్ధ ప్రకాష్‌తో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓపెన్ హౌస్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. మైన్ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతోపాటు అక్కడ అమలవుతున్న భద్రతా ప్రమాణాలు, బొగ్గు రవాణాకు సంబంధిం చిన లెక్కలను అధికారులను అడిగి తెలుసుకున్నా రు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ .. కార్మికుల శ్రమను అవమానిస్తే సహించేది లేదన్నారు.సింగరేణి సంస్థపై జరుగుతున్న ప్రచారంలో ఏది నిజం, ఏది అబద్ధమనే వాస్తవాలను ప్రజలముందుకు తీసుకురావాలనే ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల వ్యక్తిగత ప్రయోజనాలు, స్వార్థ ప్రయోజనాల కోసమే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ప్రజాప్రభుత్వం చెప్పేది కేవలం నిజాలు మాత్రమేనని, ఆ నిజాన్ని ప్రజల ముందుంచడమే తమ బాధ్యతని అన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి లో కార్మికుల చెమట, కఠోర శ్రమ దాగి ఉన్నాయని, వారి ఆత్మగౌరవాన్ని అపహాస్యం చేసేలా ఎవరు వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని అన్నారు. సింగరేణి కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, యావత్ తెలంగాణ ప్రజల ఆస్తి అని అన్నారు. ఇక్కడి వనరులు, ఈ వ్యవస్థ, ఈ శక్తి అంతా ప్రజల నుంచి వచ్చిందేనని తెలిపారు. భవిష్యత్తులోనూ సింగరేణి సంస్థ అత్యంత పారదర్శకంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.శ్రీరాంపూర్ ఓసీ మైన్ నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం మరో 28 సంవత్సరాలపాటు ఇక్కడ బొగ్గు ఉత్పత్తి కొనసాగే అవకాశం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సింగరేణి సంస్థలో జరుగుతున్న ప్రతి ప్రక్రియ అత్యంత ఆధునికంగా, కంప్యూటరైజ్డ్ విధానంలో పారదర్శకంగా సాగుతోందని అన్నారు. కార్మికుల ఆరోగ్యం, పిల్లల చదువు, వారి భవిష్యత్తుపై సింగరేణి యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే స్థానికంగా ఉన్న పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయడానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణప్రాంతాల్లో క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తోందన్న నివేదికల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైందన్నారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించి చికిత్స అందించేం దుకు వీలుగా పూర్తి ఆధునిక పరికరాలతో కూడిన 'క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సులను' మంజూరు చేస్తున్నా మన్నారు. ఈ బస్సులు ఊరూరా తిరిగి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తాయని తెలిపారు. వ్యాధి లక్షణాలు ప్రారంభ దశలోనే గుర్తిస్తే త్వరితగతిన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవచ్చన్నారు. సింగరేణి కార్మికులకు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారి కుటుంబాలను ఆదుకునేందుకు దేశంలోనే మొట్టమొదటిసారిగా రూ.1.25 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశ పెట్టామన్నారు. కార్మికుల పిల్లల ఉన్నత ఆశయాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో మేళవించి సింగరేణిని ముందుకు తీసుకువెళతామని స్పష్టం చేశారు.

## రెండున్నరేండ్ల రేవంత్ రెడ్డి పాలన అట్టర్ ఫ్లాప్

(మొదటి పేజీ తరువాయి)

మీనాక్షి నటరాజన్‌పై కేసు పెట్టించారని ఆరోపించారు. కాంగ్రెస్ లో ఉన్న అతి కొద్ది మంది నిజాయితీ పరుల్లో ఆమె ఒకరని తెలిపారు. అలాంటి వ్యక్తిపై కుట్ర చేశారని పేర్కొన్నారు. సొంత పార్టీ నేతలకు రేవంత్‌రెడ్డి అన్యాయం చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుంటున్నానని ప్రకటించిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రమేనని ఎద్దేవా చేశారు. ప్రజలకు అడ్డగోలుగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాగ్రెస్ ప్రభుత్వం అందరినీ మోసం చేస్తోందని విమర్శించారు. ఐదేండ్లలో సగం కాలం ముగిసినా ఒక్క హామీ అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు. నిరుద్యోగ భృతి రూ. 4 వేలు ఎక్కడిచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని ఇచ్చిన హామీ ఎక్కడ నెరవేరిందో నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని కేటీఆర్ సవాల్ విసిరారు. ఇచ్చిన హామీల లెక్క ప్రకారం ఒక్కో లబ్ధిదారునికి ప్రభుత్వం రూ. 1.25 లక్షలు బాకీ ఉందని గుర్తు చేశారు. ఖైరతాబాద్‌లో రెండుసార్లు గులాబీ జెండా ఎగురవేశామనీ, మూడోసారి కూడా సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలను మోసం చేసి రేవంత్ పక్కన కూర్చున్న దానం నాగేందర్ వల్ల త్వరలో ఉప ఎన్నిక రావడం ఖాయమని పేర్కొన్నారు. ప్రతి ఓటు విలువైనదనీ, జూబ్లీహిల్స్‌లో లాగా దొంగ ఓట్లతో గెలిచేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని హెచ్చరించారు. బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రతి ఓటును జాగ్రత్తగా గమనించాలని సూచించారు. జూన్ 25 నుంచి జూలై 31 వరకు జరిగే సర్ ప్రక్రియలో ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ బాధ్యతగా పనిచేయాలన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జనగణన, ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కేటీఆర్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. **మహబూబ్ నగర్ ప్రజలు కాంగ్రెస్‌ను తరిమికొడతారు** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు అన్యాయం జరుగుతోందని కేటీఆర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఉమ్మడి పాలమూరు జిల్లా బీఆర్ఎస్ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపుగా పూర్తయిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనపెట్టి, కమిషన్ల, కాంట్రాక్టుల కోసం లక్షల ఎకరాల పంటకు నీరివ్వకుండా ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణ ఏర్పాటుకు ముందు వలసల జిల్లాగా ఉండేదనీ, అలాంటి జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపామని గుర్తు చేశారు. ప్రజల్లో ఉన్న సానుకూలతను పార్టీకి అనుకూలంగా మలుచుకోవాల్సిన అవసరం ఉందనీ, ఆ దిశగా కార్యక్రమాలు చేపట్టాలని నేతలను ఆదేశించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆసక్తికర దృశ్యం కనిపించింది. లండన్ తోపాట పలు ఉన్నత విద్యాసంస్థల్లో చేరనున్న నలుగురు యువతులు రాజకీయాలపై ఆసక్తితో కేటీఆర్‌ను కలిశారు. రాజకీయనేతలుగా ఎదగాలని తాము నిర్ణయించుకున్నామనీ, కలసి పనిచేస్తామని వారు తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలన్నదే తన అభిమతమనీ, వారి ప్రయాణంలో అండగా ఉంటామని ఈ సందర్భంగా కేటీఆర్ వారికి హామీ ఇచ్చారు.

## హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం 'మూసీ'

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఎన్నో ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని ప్రక్షాళన చేసి, లండన్ లోని థేమ్స్, పారిస్ లోని సీన్ నది తరహాలో అంతర్జాతీయ స్థాయి రివర్ ఫ్రంట్‌గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సాలార్ జంగ్ మ్యూజియం కేవలం ఒక ఒంటరి భవనంగా కాకుండా అభివృద్ధి చెందిన మూసీ రివర్ ఫ్రంట్‌కు ఒక సాంస్కృతిక కిరీటంగా మారబోతోందన్నారు. పర్యాటకులు నది గుండా ప్రయాణిస్తూ, ఇక్కడి వారసత్వ వీధుల్లో నడుస్తూ, చారిత్రక కళాఖండాలను వీక్షించేలా ఒక అద్భుతమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ అంటే కేవలం చార్మినార్ మాత్రమే కాదు.. సైబర్ టవర్స్ నగరం కూడా అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ అంతే వేగంగా ఎదుగుతోందన్నారు. బిర్యానీతోపాటు బయోటెక్నాలజీ, ఐటీ, ఫార్మా రంగాల్లో గ్లోబల్ పవర్‌హౌస్‌గా ఉన్నామని తెలిపారు. చార్మినార్, గోల్కొండ, కుతుబ్ షాహీ సమాధులు, చౌమహల్లా, ఫలక్‌నుమా ప్యాలెస్‌లతో కూడిన ఓల్డ్ సిటీ హెరిటేజ్ సర్క్యూట్‌ను సలార్ జంగ్ మ్యూజియంతో అనుసంధానిస్తామన్నారు. మెరుగైన రవాణా సౌకర్యాలు, నైట్ టూరిజం, తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో గైడెడ్ వాక్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

వారసత్వం అనేది కేవలం గర్వపడటానికే కాదు.. స్థానిక గైడ్‌లు, కళాకారులు, హోటళ్లు, రవాణా రంగాల ద్వారా వేలాది మందికి జీవనోపాధి కల్పించడానికి ఉపయోగపడాలని చెప్పా రు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్ వరకు ప్రతి విద్యార్థి ఈ మ్యూజియాన్ని సందర్శించి 'ఇది నా ఆస్తి'అనే ఆత్మవిశ్వాసాన్ని పొందాలన్నారు. హైదరాబాద్‌కు ఐటీ, బిజినెస్ పనుల మీద వచ్చే గ్లోబల్ ఇన్వెస్టర్లు కేవలం బోర్డ్‌రూమ్‌లకే పరిమితం కాకుండా.. కనీసం ఒక రోజు సాలార్ జంగ్ మ్యూజియాన్ని సందర్శించి, చార్మినార్ వద్ద ఇరానీ చాయ్ తాగి ఇక్కడి సంస్కృతిని ఆస్వాదించాలని సూచించారు. మన బిర్యానీ, హలీమ్, చాయ్ కేవలం ఆహార పదార్థాలు కావు.. తెలంగాణ సాంస్కృతిక ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభాలన్నారు, ఈ 75 ఏండ్ల ప్రయాణంలో మ్యూజియాన్ని కాపాడుకుంటూ వస్తున్న క్యూరేటర్లు, కన్సర్వేటర్లు, సెక్యూరిటీ, క్లీనర్లు, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు.ఏదైనా ఒక నగరం కొన్ని సంస్థలను నిర్మిస్తే, మరికొన్ని సంస్థలు ఆ నగర ఆత్మను నిర్మిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కానీ సాలార్ జంగ్-3 ఏకంగా ప్రపంచ నాగరికతలనే భద్రపరిచారు. 43 వేల డాలను సేకరించారు. అదీ కళలపై ఆయనకున్న అపారమైన భక్తి. ప్రపంచంలోని అరుదైన సౌందర్యాన్ని, చరిత్రను తన సొంత నిధుల నుంచి సేకరించారు. వాటన్నింటినీ ప్రజల ఆస్తిగా మార్చారు.ఇదే దక్కన్ గంగా-జమునా తెహజీబ్' అని గుర్తు చేశారు. మ్యూజియం పక్కనే ప్రవహించే మూసీ నది అంటే హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం అని అన్నారు. ఎన్నో ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని ప్రక్షాళన చేసి, లండన్ లోని థేమ్స్, పారిస్ లోని సీన్ నది తరహాలో అంతర్జాతీయ స్థాయి రివర్ ఫ్రంట్‌గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సాలార్ జంగ్ మ్యూజియం కేవలం ఒక ఒంటరి భవనంగా కాకుండా అభివృద్ధి చెందిన మూసీ రివర్ ఫ్రంట్‌కు ఒక సాంస్కృతిక కిరీటంగా మారబోతోందన్నారు.

## శుభకార్యానికి వెళ్లొస్తూ.. మృత్యు ఒడిలోకి...

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు జరిపిన గాలింపు చర్యల్లో నలుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతి చెందిన వారిలో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. మృతులను గంధం సంధ్య (9), గంధం సైనీ (10), బత్తుల కార్తీక్ (12), కొనత చైతన్య (28)గా అధికారులు గుర్తించారు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం పది మంది బంధువులు కోనూరులో జరిగే ఒక శుభకార్యానికి హాజరయ్యేందుకు పడవపై కృష్ణానది దాటి వెళ్లారు. వేడుక ముగిసిన తరువాత అదే పడవపై తిరుగు ప్రయాణమయ్యా రు. నది మధ్యలోకి రాగానే ఒక్కసారిగా పడవ నియంత్రణ కోల్పోయి నీటిలో బోల్తా పడింది. అందులో ఉన్న వారంతా నీట మునిగిపో యారు. ఇది గమనించిన స్థానిక మత్స్యకారులు, గ్రామస్థులు వెంటనే నదిలోకి దూకి ఆరుగురిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని స్థానికులతో కలిసి మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నలుగురి మృతదేహాలు వెలికితీశారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పిల్లలు కళ్లముందే నదిలో మునిగి ప్రాణాలు కోల్పోవడంతో వారి బాధ వర్ణనాతీతం.

## నన్ను తరిమి కొట్టే వ్యక్తి ఈ గడ్డ మీద పుట్టలేదు : కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

దమ్ము కాంగ్రెస్ కు ఉందా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. నన్ను తరిమి కొట్టే వ్యక్తి ఈ గడ్డ మీద పుట్టలేదని, రేవంత్ రెడ్డి ఆట మొదలు పెట్టారని అన్నారు. బిజెపి 2028లో ఆట ముగిస్తుందని, కాంగ్రెస్, బిజెపి ఒక్కటేనని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణలో రాబోవు 3,4 రోజులు వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

తేదీలలో భారీ వర్షాలు... ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల నెమ్మదిగా కదులుతున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. రాగల 3,4 రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుం చి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం విడుదల చేసిన నివేదిక ప్రకారం నైరుతి రుతుపవనాల ఉత్తర పరిమితి ప్రస్తుతం హర్నై, సోలాపూర్ మీదుగా తెలంగాణలోని హైదరా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, అటుపై కళింగపట్నం, పారాదీప్, ముజఫర్‌పూర్ మీదుగా కొనసాగుతోంది. రాబోయే 4 నుంచి 5 రోజులలో తెలం గాణలోని మిగిలిన ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, బీహార్, దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు మరింత ముం దుకు సాగడానికి పరి స్థితులు పూర్తిగా అనుకూలంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.ఈనెల 18, 19,20 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో మరో 3 రోజులపాటు మార్పు ఉండదని పేర్కొంది. సోమవారం కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని 30-40 కి.మీ. వేగంతో ఈదు రుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. బలహీ నపడిన ఆవర్తనం ప్రస్తుతం వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తే దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌కు ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతం నుంచి నైరుతి బంగాళాఖాతం మీదుగా దక్షిణ తమిళనాడు వరకు, సముద్ర మట్టానికి 3.1 నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తు మధ్య ఒక ద్రోణి విస్త రించి ఉంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోకి తగినంత తేమ గాలులు వీస్తున్నాయి. మరోవైపు, దక్షిణ తెలంగాణ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టా నికి 3.1 కిలో మీటర్ల ఎత్తులో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం క్రమంగా బలహీనపడినట్లు వాతావరణ కేంద్రం విశ్లేషిం చింది. ఈ వాతావరణ మా ర్పుల నేపథ్యం లో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వాతావరణం చల్లబడనుంది. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక ఉష్ణోగ్రతల విషయానికి వస్తే రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలలో రానున్న మూడు రోజులలో పెద్దగా మార్పులు ఏమీ ఉండవని, ఎండల తీవ్రత తగ్గి సాధారణ ఉష్ణోగ్రతలు నమోద వుతా యని పేర్కొన్నారు. గంటకు 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వర్ష సూచనతో పాటు వాతావరణ కేంద్రం రాష్ట్ర ప్రజలకు పలు హెచ్చరి కలు జారీ చేసింది. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్య ంగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, ప్రయాణికులు ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద ఆశ్రయం పొందకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రేవంత్ సర్కార్ సహకరిస్తున్నందునే కేంద్రం నుంచి నిధులు: బండి

**హైదరాబాద్, జూన్ 14:** రెండు చేతులు కలిస్తే చప్పట్లు కేంద్రం, రాష్ట్రాలు కలిస్తే అభివృద్ధి అని కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. గత ప్రభుత్వ మూర్ఖత్వంతో తెలంగాణ నష్టపోయిందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బండిసంజయ్ పర్యటించారు. ఆది శ్రీనివాస్ తో కలిసి వేములవాడ సిరికొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ సహకరిస్తున్నందునే కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయని, రోడ్ కోసమే రూ. 10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలియజేశారు. గ్రామాలను మండలాలు, నియోజక వర్గాలకు కనెక్ట్ చేసేలా రోడ్ల నిర్మాణం జరుగుతుందని, ఏడేళ్లలో రూ. 22 వేల కోట్ల నిధులు తెచ్చామని, స్థానిక ఎమ్మెల్యేల సహకారంతో కరీంనగర్ సెగ్మెంట్ ను అభివృద్ధి చేస్తున్నామని బండి సంజయ్ పేర్కొన్నారు.

## సిఎం రేవంత్ కీలక నిర్ణయం..

(మొదటి పేజీ తరువాయి)

అందజేస్తోంది. అలాగే బిసి,ఎస్సి, ఎస్టిమైనారిటీ గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, పట్టణ గురుకుల పాఠశాలల విద్యార్థులకు బెల్టు, ఐడీ కార్డు, టై, స్కూల్ బ్యాగు, బూట్లు (నలుపు, తెలుపు -సాక్సులతో), బెడ్డింగ్ సామగ్రి, ప్లేటు, గ్లాసు, కటోరా, ట్రంక్ బాక్సు, పీటీ డ్రెస్, నైట్ డ్రెస్, ట్రాక్ సూట్‌తో కూడిన సంపూర్ణమైన కిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేయనుంది. మైనారిటీ గురుకులాల్లోని విద్యార్థులకు తొలిసారిగా ట్రాక్ సూట్, నైట్ డ్రెస్‌లను రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్నది. ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ పాఠశాలల్లోని విద్యార్థులకు తొలిసారిగా నల్లటి బూట్లు, బెల్టును రాష్ట్ర ప్రభుత్వం అందజేయనుంది.ఇంటర్ విద్యార్థులకు బ్యాగు, బెల్టు, టై, బూట్లు, సాక్సులు గత ప్రభుత్వాలు ఇప్పటివరకు ప్రభుత్వాలు పాఠశాలలకే పెద్దపీట వేశాయి. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులపైనా ప్రత్యేకంగా దృష్టిసారించింది. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూలేని విధంగా తొలిసారి ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లోని సుమారు 2 లక్షల మంది విద్యార్థులకు కాలేజీ బ్యాగు, బెల్టు, టై, నల్లటి బూట్లు, సాక్సులు అందజేయనుంది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లోని విద్యార్థులకు సంబంధించిన పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ఇప్పటికే ఆయా సంస్థలకు చేరాయి.తొలి వారంలోనే వాటి పంపిణీ పూర్తి కానుంది. విద్యార్థులకు యూనిఫాంతో పాటు అందజేసే బూట్లు, సాక్సులు, టైలు, బెల్టులు, గురకుల్లాలోని విద్యార్థులకు అందజేసే దుప్పట్లు, ప్లేట్లు, గ్లాస్లు ప్రతి ఒక్కటి నాణ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ టెండర్లను పిలిచింది. మిగిలిన ఆర్డర్లను టిజిఎస్‌సిఐ, టిజిఎల్ఐపిసి, తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ టిజిటిపిసిలకు రాష్ట్ర ప్రభుత్వం అప్పజెప్పింది. ఈ మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేస్తున్నది రూ.687.78 కోట్లు మాత్రమే.

# తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులకు నెలకు రూ.15 వేల పెన్షన్ ఇవ్వాలి

● ప్రభుత్వం మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలి: మెట్టు శ్రీధర్



**పటాన్చెరు ,జూన్14 (ప్రజావాణి) :** తీవ్ర వైకల్యంతో పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు నెలకు రూ.15,000 పెన్షన్ మంజూరు చేయాలని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ దివ్యాంగుల సంఘం (ఎవీణూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో 80 శాతం పైగా వైకల్యం కలిగి పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు మానవతా దృక్పథంతో నెలకు సుమారు రూ.15 వేల పెన్షన్ అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.దేశంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థ కలిగిన రాష్ట్రంగా తెలంగాణను పేర్కొంటున్న నేపథ్యంలో, మన రాష్ట్రంలో కూడా అదే తరహాలో తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులకు నెలకు రూ.15 వేల పెన్షన్ అందించాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి దివ్యాంగులు కేవలం 4 నుంచి 5 వేల మంది మాత్రమే ఉంటారని, వారికి ఈ మేరకు పెన్షన్ అందించినా ప్రభుత్వంపై నెలకు సుమారు రూ.7.5 కోట్ల లోపే అదనపు భారం పడుతుందని వివరించారు.అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న ప్రజాప్రతినిధులు, మంత్రులకు సైతం సహాయకులు అందుబాటులో ఉంటారని, పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు కేర్ టేకర్ అవసరం మరింత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. వారి సంరక్షణ, పోషణ కోసం ప్రత్యేక పెన్షన్ ఎంతో అవసరమని స్పష్టం చేశారు. అదేవిధంగా, రాష్ట్రంలో మరణించిన వ్యక్తుల పేర్లపై లేదా అనర్హుల ఖాతాల్లో ఇంకా పెన్షన్ సొమ్ము జమ అవుతోందని ఆరోపించారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు పారదర్శకంగా వ్యవహరించి అనర్హుల పెన్షన్లను తొలగించి, నిజమైన అర్హులైన తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులకు నెలకు రూ.15 వేల పెన్షన్ మంజూరు చేసి మానవతా కోణంలో ఆదుకోవాలని తెలంగాణ యువజన సంఘాల సమితి తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని మెట్టు శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో టీఎండీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్, యువ చైతన్య దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు మహేష్ కుమార్, సామాజిక కార్యకర్త బాపు వెంకన్న, నరేందర్, సత్యనారాయణ రెడ్డి, సాయి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో నూతన పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి స్థల పరిశీలన





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 14:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలిసి పెద్దపల్లిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్ల నూతన భవనాల నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు సంబంధిత ప్రాంతాలను సందర్శించి, భవనాల నిర్మాణానికి అనుకూలత, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్థలాల వివరాలను సమీక్షించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై చర్చించారు.పోలీస్ శాఖకు ఆధునిక సదుపాయాలతో కూడిన భవనాలు నిర్మించడం ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడంతో పాటు పోలీసు సిబ్బందికి మెరుగైన పని వాతావరణం కల్పించవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారి గంగయ్య మున్సిపల్ ఛైర్మెన్ నుగిల్లా మల్లయ్య గ్రంధాలయ ఛైర్మెన్ అన్నయ్య గౌడ్ సుల్తానాబాద్ మార్కెట్ ఛైర్మెన్ ప్రకాష్ రావు కౌన్సిలర్లు సర్పంచ్ లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ శాస్త్రవేత్త అవార్డు అందుకున్న డా. మేకల శంకర్





**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 14:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రధాన శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తున్న పెద్దపల్లి జిల్లా తేలుకుంట గ్రామానికి చెందిన డా. మేకల శంకర్ ప్రతిష్టాత్మకమైన డా. బి.ఆర్. అంబేద్కర్ ఉత్తమ ప్రతిభ శాస్త్రవేత్త అవార్డును అందుకున్నారు.రాజేంద్రనగర్‌లోని సహజ వనరులు, పర్యావరణ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 62వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మధుర స్వామినాథన్ చేతుల మీదుగా డా. మేకల శంకర్ ఈ అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు డా. మేకల శంకర్‌ను అభినందించారు. జిల్లా యువత వ్యవసాయ సాంకేతిక విద్య, పరిశోధనల వైపు మరింతగా ఆసక్తి కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అవార్డు అందుకున్న డా. మేకల శంకర్‌కు జిల్లాలోని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు మరియు శాస్త్రవేత్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ సేవలు అభినందనీయం




**ప్రజావాణి -- జన్నారం** జన్నారం మండలంలోని ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోందని స్థానిక ప్రజలు ప్రశంసించారు. హాస్పిటల్‌లోని వైద్యులు రాత్రింబవళ్లు 24 గంటలు అందుబాటులో ఉంటూ అత్యవసర పరిస్థితుల్లో కూడా రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఖానాపూర్ నియోజకవర్గం పరిధిలోని జన్నారం మండలంతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ సేవలను వినియోగించుకుంటున్నారు. చిన్నారులతో పాటు ఇతర రోగులకు కూడా స్వచ్ఛమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం హాస్పిటల్ ప్రత్యేకతగా పేర్కొన్నారు.ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ చైర్మన్ మగ్గిడి తిరుపతి ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు మరియు మండల స్థాయి అధికారులు అభినందించారు.జన్నారం మండలంలో ప్రముఖ వైద్య సంస్థగా ఎదిగిన ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ ఇదే విధంగా ప్రజలకు సేవలందిస్తూ ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది, హాస్పిటల్ యాజమాన్యానికి గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి డాన్స్ పోటీల్లో డి.ఎస్.ఎస్.పి విద్యార్థుల ప్రతిభ

● గుమ్మడిదలకు కీర్తి తెచ్చిన చిన్నారులు
● విజేతలను అభినందించిన గోవర్ధన్ రెడ్డి, కుమార్ గౌడ్



**గుమ్మడిదల,జూన్ 14(ప్రజావాణి) :** వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి డాన్స్ పోటీల్లో గుమ్మడిదల మండలానికి చెందిన డి.ఎస్.ఎస్.పి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చి పలు బహుమతులు సాధించారు. వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకుని గుమ్మడిదల ప్రాంతానికి గుర్తింపు తీసుకొచ్చారు.అకాడమీ మాస్టర్ శివ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు తమ నృత్య నైపుణ్యంతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా క్లాసికల్ డాన్స్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల కఠోర సాధన, పట్టుదల రాష్ట్రస్థాయి విజయాలకు కారణమైందని నిర్వాహకులు పేర్కొన్నారు.పోటీల్లో ఏ. యశస్విని, ఆకాంక్ష, హరిప్రియ, యశ్మిత, అనన్యలు ప్రథమ బహుమతులు సాధించగా, వరుణ్, సాయి, అశ్వత్, గణేష్, సిద్ధులు ద్వితీయ బహుమతులు అందుకున్నారు. అక్షయ, రుచిత, వర్షితలు తృతీయ బహుమతులు దక్కించుకోగా, క్లాసికల్ డాన్స్ విభాగంలో విద్య ద్వితీయ బహుమతి సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది.ఈ సందర్భంగా విజేతలను సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు కళారంగంలోనూ రాణించడం సంతోషకరమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.విజేత విద్యార్థులను వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అభినందించారు. డి.ఎస్.ఎస్.పి డ్యాన్స్ అకాడమీ మాస్టర్ శివ శిక్షణలో విద్యార్థులు సాధిస్తున్న విజయాలు ప్రాంతానికి గర్వకారణంగా నిలుస్తున్నాయని పలువురు పేర్కొన్నారు.

# ఓవైపు భారీ వర్షాలు.. మరోవైపు భగ్గుమంటున్న ఎండలు!

● భిన్నమైన వాతావరణంతో తల్లడిల్లుతున్న ప్రజలు



**మంథని నియోజకవర్గం, జూన్ 14, ప్రజావాణి:** రాష్ట్రంలో ఒకవైపు వర్షాలు కురుస్తూ ఉపశమనం కలిగిస్తున్నప్పటికీ, మరోవైపు ఎండల తీవ్ర జీవిత మాత్రం తగ్గడం లేదు. 22 జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవుతున్నాయి. రుతుపవనాల ప్రభావంతో వాతావరణం చల్లబడుతుందని భావించిన ప్రజలు, ప్రస్తుతం వర్షాలు, ఉక్కపోత, వడగాల్పులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, తీగల సమీపంలో నిలబడకుండా జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు.

# పంచ పరివర్తన ద్వారానే హిందూ సమాజ పరివర్తన

● కరీనగర్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ జీ...



**రాయికల్; జూన్ 14 (ప్రజావాణి)** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా సద్భావన కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం రాయికల్ మండల కేంద్రంలోని గుడికోట ఆవరణలో గల ఫంక్షన్ హాల్‌లో అన్ని కులాల మండల స్థాయి నాయకుల సద్భావన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయికల్, మేడిపెల్లి, భీమారం, కోరుట్ల మండలాలకు చెందిన వివిధ కుల సంఘాల పెద్దలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా కరీనగర్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ జీ మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలు, పర్యావరణ పరిరక్షణ, పంచ పరివర్తన్ విస్తృతంగా చర్చించారు.కుటుంబ ప్రభోధన్ లో భాగంగా కుటుంబ వ్యవస్థ బలోపేతం, వారానికి ఒకసారి కుటుంబంతో కలిసి దేవాలయ దర్శనం, కలిసి భోజనం, భజనలు, తీర్థయాత్రలు చేయడం. పిల్లలకు రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలు చెప్పడం, ఇంట్లో మాతృభాషలో మాట్లాడడం, పర్యావరణ పరిరక్షణలో లో భాగంగా చెట్లు పెంచడం, విద్యుత్-నీరు పొదుపు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ, పరిసరాల పరిశుభ్రత, సామాజిక సమరసతలో భాగంగా కుల, మత భేదాలు లేకుండా అందరం ఒకటిగా జీవించాలి అనే సందేశం, "మనమంతా హిందువులం -- మనమంతా బంధువులం", గడపలోపలే కులం, గడప దాటితే హిందువులం అనే భావనను బలపరిచాలన్నారు.స్వదేశీ ఆచరణలో భాగంగా స్వదేశీ వస్తువుల వినియోగం, భారతీయ భాషల ప్రోత్సాహం, సనాతన సంప్రదాయాల పాటింపు.

పౌర నియమాలలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, క్యూ విధానం అనుసరించడం, పర్యాటక ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచడం, దేశభక్తి భావన పెంపొందించుకోవడం.

ఈ సదస్సులో మాట్లాడిన ప్రముఖులు వ్యక్తి మార్పు ద్వారానే సమాజ మార్పు సాధ్యమని, పంచ పరివర్తన్ ద్వారా హిందూ సమాజం బలోపేతం అవుతుందని తెలిపారు. వ్యక్తి నిర్మాణం, ధర్మ పరిరక్షణే సంఘం ధ్యేయమని చెప్పారు. సంఘం నిత్యశాఖల ద్వారా దేశభక్తి, సేవాభావం కలిగిన వ్యక్తులను తీర్చిదిద్దుతుందని వివరించారు. సమాజంలో ఐక్యతతో పాటు సనాతన ధర్మ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో విలువల పరిరక్షణ, పర్యావరణ చైతన్యం, సామాజిక ఐక్యతకు కొత్త దిశ చూపినట్లుగా ఉంటుందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కల్లెడ ధర్మపురి, కూనారపు భూమేష్, ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, కార్యక్రమ సంయోజక్ తోపారపు రవీందర్, సహసంయోజక్ ఎద్దండి ముత్యంపు రాజు, ఖండ సహకార్యవాహ్ మెండె అంజయ్య, జిల్లా సహకార్యవాహ్ కొంగరి సాయికృష్ణ, రాయికల్ నగర కార్యవాహ్ చెంగళి మహేష్, గన్నవరం గంగాధర్, తురగ రాజారెడ్డి, బొమ్మకంటి రాంగోపాల్, కాయితి గంగాధర్, బొంగోని భూమాగౌడ్, ఇటిక్యాల విడిసి ఛైర్మన్ అనుపురం లింబాద్రిగౌడ్, కురిసెంగ వేణు, సామల్ల సతీష్, దాసరి గంగాధర్, కాస శంకరచారి, రామరాజు, చెంగళి గంగాధర్, జవ్వాజి శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, ఏనుగు ముత్యం రెడ్డి, సాయిరాజ్ గౌడ్, వాకిటి గంగారెడ్డి, తిరుపతి నాయక్, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కొండంరాజుపల్లిలో ఐదు నెమళ్ల మృతి



**ప్రజావాణి,నంగునూరు, జూన్ 14:** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజుపల్లి గ్రామ శివారులో జాతీయ పక్షులు మృతి చెందాయి. గ్రామంలోని ఏనుగు రాళ్ల సమీపంలో ఐదు నెమళ్ళు అనుమానాస్పద స్థితిలో చనిపోయాయి. ఒకేచోట ఐదు జాతీయ పక్షులు మృతి చెందడంతో స్థానికంగా కలకలం సృష్టించింది. నెమళ్ళు చనిపోయిన విషయాన్ని ఆదివారం గుర్తించిన కొండంరాజుపల్లి గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. గ్రామస్తుల సమాచారం మేరకు అటవీ శాఖకు చెందిన సిద్దిపేట డిప్యూటీ రేంజ్ అధికారి జె.పద్మ, ఫారెస్ట్ బీట్ అధికారి (ఎఫ్‌బీఓ) ఎస్.రవి కిరణ్‌తో పాటు అటవీ శాఖ సిబ్బంది ఆదివారం సంఘటనా స్థలాన్ని సందర్శించారు. నెమళ్లు మృతి చెందిన ప్రదేశాన్ని పరిశీలించారు. చనిపోయిన నెమళ్ళను పరిశీలించి వివరాలు సేకరించారు. నెమళ్లు విష పూరిత ఆహారం తీసుకోవడం వల్ల మృతి చెందాయా? ఏదైనా వ్యాధి వల్ల చని పోయాయా? లేక కారణాలు ఉన్నాయా? అనే కోణాల్లో అధికారులు విచారణ చేపట్టారు. మృతి చెందిన నెమళ్ళకు పోస్టుమార్టం నిర్వహించారు. నమూనాలను పరీక్షలకు పంపించారు. నమూనా పరీక్షల నివేదికలు వచ్చిన తర్వాత నెమళ్ళ మృతికి గల కారణాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఒకేసారి ఐదు నెమళ్లు మృతి చెందడం వన్యప్రాణి ప్రేమికులను, గ్రామస్థులను ఆందోళనకు గురిచేసింది. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోందని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. నివేదిక ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

# అక్రమంగా ఈత చెట్టు కొట్టివేత.. ఆందోళనలో గౌడ్ సంఘం నేతలు





**షాబాద్//, జూన్ 14( ప్రజావాణి)** షాబాద్ మండల పరిధిలోని మరియాపూర్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా ఈత చెట్టును నరికి వేయడంతో గౌడ్ సంఘం నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తరతరాలుగా గౌడ్ కుటుంబాల జీవనాధారంగా ఉన్న ఈత చెట్లను రక్షించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.గ్రామ శివారులో ఉన్న ఈత చెట్టును కొందరు వ్యక్తులు రాత్రి సమయంలో అక్రమంగా కొట్టివేసినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న గౌడ్ సంఘం నాయకులు ఘటన స్థలాన్ని పరిశీలించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గౌడ్ సంఘం నేతలు మాట్లాడుతూ, ఈత చెట్లు తమ వృత్తికి ఆధారమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమంగా చెట్లను నరికివేస్తున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే గ్రామాల్లో ఉన్న ఈత చెట్ల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఘటనపై గ్రామంలో చర్చనీయాంశంగా మారగా, సంబంధిత శాఖ అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సోమవారం ,
జూన్ 15, 2026
ప్రజావాణి
తెలుగు దైనిక


# మంథని అయ్యగారి చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు

● నిర్మాణ పనుల్లో రాజీ పడకూడదు



**మంథని నియోజక వర్గం, జూన్ 14, ప్రజావాణి:** మంథని పట్టణంలోని అయ్యగారి చెరువు సుందరీకరణ పనులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం పరిశీలించారు. చెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "మంథని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అయ్యగారి చెరువును అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని, పనులలో ఎటువంటి జాప్యం ఉండకూడదని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తవ్వాలంటే, అవసరమైతే రాత్రి, పగలు శ్రమించి పనులను వేగవంతం చేయాలని" అధికారులను ఆదేశించారు.నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ పనులు త్వరగా పూర్తయితే పట్టణ వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ ను రద్దు చేయాలి

● రైతు సంఘం మండల అధ్యక్షులు శశిధర్ రెడ్డి



**ప్రజావాణి వేములపల్లి జూన్ 14:**రైతు సంఘం వేములపల్లి మండల కమిటీ సమావేశం స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు పాదూరి శశిధర్ రెడ్డి , అధ్యక్షతన జరిగిందిలి .ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి పాల్వాయి రాంరెడ్డి మాట్లాడుతూ రైతులు యూరియా కోసం పిఎసిఎస్ ముందు పడికాపులు కాస్తున్న పరిస్థితి ఏర్పడింది అన్నారు. తక్షణమే యూరియా యాప్ ను రద్దుచేసి రైతులకు పాత పద్ధతిలో యూరియాను అందజేయాలని రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శిలు చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, పుట్టల సైదులు, మండల ఉపాధ్యక్షులు పుట్ట రేనయ్య, వల్లమల్ల ఎల్లయ్య, మండల కమిటీ సభ్యులు అనీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బత్తుల గోవర్ధన , పొదిల్లా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పునః ప్రతిష్ఠా మహోత్సవాలకు రూ.15 వేల విరాళం



**ప్రజావాణి నంగునూరు,జూన్14** :నంగునూరులోని అభయాంజనేయ స్వామి పునః ప్రతిష్ఠా మహోత్సవాల కోసం నంగునూరుకు చెందిన ఉపాధ్యాయుడు గోటూరి శ్రీనివాస రెడ్డి రూ. 15 వేల విరాళం అందించారు. ఈ మేరకు ఆదివారం ఈ డబ్బులను ఆలయ కమిటీ అధ్యక్షుడు మెతుకు హనుమంత రెడ్డికి అందజేశారు. గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయాన్ని విస్తరించాలని నిర్ణయించి ఇటీవల భక్తులు, దాతల సహకారంతో దేవాలయ విస్తరణలో భాగంగా పునర్నిర్మించారు. పునర్నిర్మించిన ఆలయంలో గ్రామ పురోహితుడు ఆదిరాల సాయినాథ శర్మ, ప్రముఖ వేద పండితుడు జనమంచి సీతారామ శర్మ ఆధ్వర్యంలో ఈ నెలలో ఆంజనేయ స్వామి పునః ప్రతిష్ఠా మహోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంట్లో భాగంగా ఈ ఉత్సవాలకు తన వంతు సహాయంగా గోటూరు శ్రీనివాస రెడ్డి రూ. 15వేల విరాళాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు మెతుకు హనుమంత రెడ్డి అందించారు. ఆలయ కమిటీ తరపున శ్రీనివాసరెడ్డికి మెతుకు హనుమంత రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలల పుస్తకాల దందాను ఆపాలి:మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బేగరి మహేష్



**షాద్ నగర్ ప్రజావాణి, జూన్ 14:**రంగారెడ్డి జిల్లా: ప్రైవేట్ పాఠశాలల్లో కొనసాగుతున్న పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, బ్యాగులు, షూస్ విక్రయాల దందాపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ స్కూల్స్‌లో విద్యార్థుల తల్లిదండ్రులను బలవంతంగా స్కూల్ యాజమాన్యం సూచించిన షాపుల నుంచే పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్‌లో లభించే పుస్తకాల కంటే 30 నుంచి 60 శాతం వరకు అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారని పేర్కొన్నారు. అదే విధంగా కొన్ని పాఠశాలలు తమ లోగోతో పుస్తకాలు ముద్రించి అధిక ధరలకు విక్రయిస్తున్నాయని, పాత పుస్తకాలను కూడా కొత్తవిగా చూపించి అమ్ముతున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి రూ. 8,000 నుంచి రూ. 15,000 వరకు పుస్తకాలు, నోట్‌బుక్స్, స్టేషనరీ పేరుతో అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్మిషన్ లేని ప్రైవేట్ పాఠశాలలపై కూడా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రేపటి నుంచి అన్ని ప్రైవేట్ స్కూల్స్‌లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ వసూళ్లు, పుస్తకాల దందాను అరికట్టాలని విద్యా అధికారులను కోరారు.ప్రైవేట్ పాఠశాలలు విద్యను అందించే కేంద్రాలుగా ఉండాలే గానీ వ్యాపార సంస్థలుగా మారకూడదని, విద్యను లాభార్జన సాధనంగా మార్చడం సమాజానికి హానికరమని అన్నారు. తల్లిదండ్రులు కూడా మేల్కొని తమ హక్కుల కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# రక్తదానం ఆరోగ్యానికి ప్రయోజనకరం



**రాయికల్, జూన్ 14 (ప్రజావాణి):** రక్తదానం ఆరోగ్యానికి ప్రయోజనకరమని వైద్య విద్యార్థి కన్నవేణి రిషిత్ రెడ్డి అన్నారు.ఆదివారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణానికి చెందిన వైద్య విద్యార్థి కన్నవేణి రిషిత్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నాడు.సిద్దిపేట వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ 3వ సంవత్సరం చదువుతున్న రిషిత్ రెడ్డి జగిత్యాలలోని నెలవెల్లి బ్లడ్ బ్యాంక్‌లో మూడవసారి రక్తదానం చేశాడు.ఈ సందర్భంగా రిషిత్ రెడ్డి మాట్లాడుతూ, ఒక వైద్య విద్యార్థిగా రక్తం కొరత వల్ల రోగులు పడే ఇబ్బందులను నేను నిత్యం గమనిస్తూ ఉంటాను.మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుంది.యువత అంత ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకొని, క్రమం తప్పకుండా రక్తదానం చేయడానికి ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు.రక్తదానం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ఆరోగ్యానికి మంచిదని విద్యార్థులు ముందుకు రావాలని కోరారు.

# చేపలు వేట నిషేధ గడువు ముగియడంతో వేటకు సిద్ధమంటున్న గంగ పుత్రులు..

● 61 రోజుల వేట నిషేధము నేటితో ముగిసింది...
● చేపల వేట పయనం అవుతున్న మత్స్యకారులు..







**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రభుత్వము సముద్ర సంపద ను పెంచేందుకు వీలుగా ప్రతి ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు వేట నిషేధము విధించిన విషయము విదితమే . ప్రభుత్వం సముద్రములో వేట నిషేధము నేటితో ముగిసింది. దీంతో గంగ పుత్రులు సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్న వారికి 61 రోజులు పాటు సముద్రము లో వేటకు వెళ్ళక పోవడము తో మత్స్య కారులు అర్థిక అవస్తలు పడ్డారు..చేపల వేటకు వేళ అయింది. 61 రోజుల తర్వాత మళ్లీ సంద్రంలోకి వెళ్లాల్సిన సమయం వచ్చింది. విరామ సమయంలో సరైన ఉపాధి లేక ఇబ్బందులు పడిన గంగపుత్రులు హమ్మయ్యా అనుకుంటున్నారు. వేట కోసం సరంజామాను సిద్ధం చేసుకున్నారు. బోట్లకు చిన్న చిన్న మరమ్మతులు పూర్తి చేసుకున్నారు. వలలు, ఇతర పరికరాలు, డీజిల్‌ను ఓ పక్కన భద్రపరిచారు. ఆదివారం అర్ధరాత్రి తర్వాత కాని, సోమవారం వేకువజామున కాని బయలుదేరనున్నారు. చేపల సంతతి వృద్ధిలో భాగంగా ప్రభుత్వం ఏటా 61 రోజుల పాటు సముద్రంలో చేపల వేటపై నిషేధం విధిస్తుంటుంది. ఈ ఏడాది కూడా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు నిషేధం అమలు చేసింది. ఈ సమయంలో తెప్ప బోటుతో మాత్రమే నిర్ణీత దూరం వరకు వేటకు అవకాశం ఉంటుంది. విరామ సమయంలో మోటారు బోట్లపై చేపల వేటకు వెళ్లకూడదు. ఈ గడువు పూర్తికావస్తుండడంతో మత్స్యకారులు వేటకు సన్నద్ధమవుతున్నారు. 14వ తేదీ అర్ధరాత్రి నుంచి వేట సాగించేందుకు చూస్తున్నారు. ఇదిలా ఉండగా వేట నిషేధ సమయంలో అర్హులైన మత్స్యకార కుటుంబాలకు మత్స్యకార సేవలో పథకం కింద ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ. 20వేలు చొప్పున భృతి అందజేస్తోంది. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం రెండో విడతగా మత్స్యకారుల సేవలో పథకాన్ని అందజేసింది. అయితే ఇతర పనులేవీ చేయలేక వారు కాస్త ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. వేట నిషేధ గడువు ఎప్పుడు ముగిస్తుందా అని ఎదురు చూస్తూ వచ్చారు. గడువు పూర్తికావడంతో అన్నిరకాల వేట సామగ్రిని సిద్ధం చేసుకున్నారు."జిల్లాలో సుమారు 20 వేలమంది మత్స్య కారులు సముద్రాన్ని నమ్ముకుని వేట సాగిస్తున్నారు.జిల్లాలో రణస్థలం , గార, హెచ్చర్ల, కవిటి, బారువా, వజ్రపు కొత్తూరు తదితర ప్రాంతాల్లోనీ గంగ పుత్రులు సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్నారు. 61 రోజుల పాటు సముద్రము పై వేటకు వెళ్ళక పోవడము వల్ల ఇక్కడ మత్స్య కారులు ఆర్దికంగా వెనుక బాటులోకి ఉన్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..ఎట్టకేలకు సముద్రము లో చేపలు వేటకు సిద్ధమైన మత్స్య కారులు అంతా మంచి ఫలితాలు రావాలని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు...

# నక్ష బాట కబ్జా కబ్జా చేసి పెమేన కిష్టయ్య కిష్టయ్య

● గొల్లూరుగూడలో గ్రామపంచాయతీ పరిధిలో పామేనా కిష్టయ్య కబ్జాదారుడు











**షాబాద్ //జూన్ 14( ప్రజావాణి)**షాబాద్ మండలంలోని గొల్లూరుగూడ గ్రామ పంచాయతీ పరిధిలో నక్షబాట (ప్రజా రహదారి) కబ్జ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామానికి చెందిన రైతులు, పామెన కిష్టయ్య నక్షబాటను ఆక్రమించి వ్యవసాయ భూములకు వెళ్లే దారిని అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.రైతుల కథనం ప్రకారం, సంవత్సరాలుగా వినియోగంలో ఉన్న దారిపై ఇటీవల కంచె ఏర్పాటు చేయడంతో వ్యవసాయ పనులకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంటల సాగు, వ్యవసాయ యంత్రాల రాకపోకలు, దిగుబడుల తరలింపులో ఆటంకాలు ఏర్పడుతున్నాయని రైతులు వాపోతున్నారు.ఈ విషయంపై సంబంధిత రెవెన్యూ, పంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నక్షబాటపై ఉన్న కబ్జాను తొలగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి భూ రికార్డులను పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.
హెడ్డింగ్‌లు:గొల్లూరుగూడలో నక్షబాట కబ్జా కలకలం.. రైతుల ఆందోళనరైతుల దారికి అడ్డుకట్ట?.. పామెన కిష్టయ్యపై ఆరోపణలు నక్షబాట ఆక్రమణతో సాగుకు ఆటంకం.. అధికారుల జోక్యం కోరుతున్న రైతులు వ్యవసాయ భూములకు దారి మూసివేత?.. గొల్లూరుగూడలో వివాదం

# నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేస్తే పీడి యాక్ట్ కేసు నమోదు చేయాలి...!

● సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలు తయారు చేసే కంపెనీల పై ఆంక్షలు విధించాలని గుర్తింపు పొందిన విత్తన సంస్థలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు సరఫరా చేసే కంపెనీలపై పీడి యాక్ట్ కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని రాయల వీరయ్య భవనం లో పార్టీ మండల కమిటీ సమావేశంలో తోటకూరి వెంకట నరసయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతున్న ఎక్కువ శాతం నకిలీ విత్తనాలు తయారు చేసి రైతుల్ని నిలువున ముంచేస్తున్నారని గతం లో నాసిరక విత్తనాలు నాటడం దిగుబడి రాక రైతుల పూర్తిస్థాయి లో నష్టపోయి పురుగులు కీటకాలు ఎక్కువగా ప్రత్యక్షమై పంట దిగుబడి తగ్గిపోయిందన్నారు. నాసిరకం కంపెనీలపై దృష్టి పెట్టి వాటిని అరికట్టాలన్నారు అంతే కాకుండా మార్కెట్ కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసి రెండు నెలలు పూర్తయితున్న కానీ మొక్కజొన్నలు అమ్ముకున్న రైతులు ఖాతాలలో డబ్బులు తక్షణమే జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా గత సీజన్లో రైతులు యూరియా కొరకు చాలా అవస్థలు పడిన పరిస్థితి చూశామన్నారు అలాంటి పరిస్థితి కాకుండా ప్రభుత్వం ముందస్తుగా ఈ వ్యవసాయ సీజన్లో రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని కోరారు. రైతాంగానికి ఎక్కువ శాతం ప్రాముఖ్యత ఇస్తేనే ఏ ప్రభుత్వమైనా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుగుల్లి గోపాలరావు వత్సవాయి జానకి రాములు, దేశ బోయిన ఉపేందర్. మధిర డివిజన్ కమిటీ సభ్యులు ఆలస్యం రవి మడుపల్లి కిరణ్ బాబు మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు కాటబత్తిని వీరబాబు వాకా సీతారామిరెడ్డి, గడ్డం రమణ కోటేశ్వరరావు నన్నక కృష్ణమూర్తి జల్లేపల్లి పుల్లయ్య రౌతు అప్పారావు లింగం కోటి ఓబిన బోయిన అచ్చయ్య బల్లి వీరయ్య పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ చేతుల మీదుగా రాష్ట్ర అవార్డు అందుకున్న కావేటి రాజగోపాల్

● ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సేవలకు గుర్తింపు





**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 14** హైదరాబాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గత నాలుగు నుంచి ఐదు సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, రక్తదాతలను ప్రోత్సహిస్తూ విశేష సేవలు అందించిన కావేటి రాజగోపాల్‌కు ప్రతిష్టాత్మక రాష్ట్ర అవార్డు లభించింది.ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్ రాజ్‌భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.అదే కార్యక్రమంలో అత్యధిక సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన కడమంచి శివకు కూడా రాష్ట్ర అవార్డు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా రక్తదాన ఉద్యమానికి సేవలందిస్తున్న వారిని గవర్నర్ అభినందించి, సమాజంలో మరింత మంది స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఐఏఎస్, డీఐజీ మహేష్ భగత్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సీఈఓ ఔ సెక్రటరీ రాములు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తదితరులు పాల్గొన్నారు.కావేటి రాజగోపాల్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు లభించడంపై పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సామాజిక సేవకులు మరియు రెడ్ క్రాస్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# సంఘటిత శక్తితోనే రాజకీయ ప్రయోజనాలు సాధ్యం

- మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు
- పుట్టం పురుషోత్తం పటేల్
- జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా జడల సురేందర్ ఏకగ్రీవ ఎన్నిక





**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 14:** పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో 23వ వార్డు కౌన్సిలర్ జడల సురేందర్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రక్రియ ఎన్నికల నిర్వహణ అధికారి సాదుల వెంకటేశ్వర్ పటేల్ పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల ఫలితాల అనంతరం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం పటేల్ నూతన జిల్లా అధ్యక్షుడు జడల సురేందర్‌కు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పుట్టం పురుషోత్తం పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించే సామర్థ్యం కలిగిన వారని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న జనగణనలో మున్నూరు కాపుల జనాభాను తక్కువగా నమోదు చేస్తున్నారని, ఇది సామాజిక, రాజకీయ అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి యువకుడు బాధ్యతగా గ్రామాల్లో ఇంటింటి వివరాలను సేకరించి సరైన గణాంకాలు నమోదు అయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మున్నూరు కాపులకు తగిన ప్రాతినిధ్యం దక్కేలా సంఘం ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కేంద్రంలో మున్నూరు కాపుల కోసం ఆధునిక కమ్యూనిటీ హాల్, పేద విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం స్థల సేకరణతో పాటు ప్రభుత్వ, ప్రజాప్రతినిధుల సహకారాన్ని పొందేందుకు నూతన అధ్యక్షుడు కృషి చేయాలని సూచించారు. కుల సంఘాలు కేవలం తమ వర్గాల అభివృద్ధికే పరిమితం కాకుండా, ఇతర కుల సంఘాలతో సమన్వయం చేసుకుంటూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడు జడల సురేందర్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, మున్నూరు కాపుల ఐక్యత, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్, మల్క రామస్వామి, ఎలువాక రాజయ్య, అమిరిశెట్టి రామస్వామి, బిరుదు కృష్ణ, తూముల శ్రీనివాస్, బండారు రామ్మూర్తి, ఆకుల మహేందర్, గంట రమేష్, వునుకొండ శ్రీధర్, విజయలక్ష్మి, హరిశంకర్, ఆకుల వివేక్ పటేల్, పూదరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మున్నూరు కాపు సంఘ సభ్యులు నూతన అధ్యక్షుడిని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# గుర్రం వెంకటరెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 14** గరిడేపల్లి మండలంలో గల గానుగబండ గ్రామంలో జరిగిన, గానుగబండ మాజీ ఎంపీటీసీ గుర్రం వెంకటరెడ్డి దశధిన కార్యక్రమంలో పాల్గొన్న గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ సందర్భంగా వెంకటరెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి పైడిమర్రి రంగనాథ్ బచ్చలకూరి కృష్ణ షేక్ చాంద్ దేవదానం కోటిరెడ్డి పరమేష్ సందీప్ శంబయ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి



**చిలుకూరు జూన్14(ప్రజావాణి):** చిలుకూరు మండలంలోని మాధవ గూడెం గ్రామంలో సెంటు భూమిలేని, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుడిగే ఆదినారాయణ కోరారు, పార్టీలకు అతీతంగా, గ్రామంలో నిరుపేదలను గుర్తించి, వారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించి వారి అభివృద్ధికి, దోహదపడాలని అన్నారు, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎటువంటి అవకతవకలు జరిగిన కలెక్టర్ ఆఫీసును ముట్టడించడానికి కూడా వెనకాడమని హెచ్చరించారు.

# ఉద్దానం లో కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణపై తప్పుడు ప్రచారాలతో ప్రజలను గందరగోళం చేస్తున్న అదికార, ప్రజా ప్రతినిధులు..

- కార్గో ఎయిర్ పోర్టు కోసము బాదితులు భూములు ఇచ్చేది లేదు.
- ఖండించిన ఉద్దాన ప్రాంత వామపక్ష విప్లవ పార్టీలు, బాధిత రైతులు..
- నిన్న రైతులు భూములు ఇస్తామని ప్రచారము పై మండి పడుతున్న కార్గో ఎయిర్ పోర్టు బాదితులు










**పలాస ప్రజావాణి ప్రతినిధి** పచ్చని ఉద్దానంలో కార్గో ఎయిర్ పోర్టు వద్దనీ రెండేళ్లుగా ఉద్యమాలు జరుగుతున్నాయి . అయినా పాలకులు అవేమి పట్టించుకోకుండా పక్కదారిలో ఇక్కడ కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణానికి పాలకులు సిద్ధము కావడపై ఉద్దానం లోని విప్లవ,వామపక్ష , పౌర హక్కుల సంఘం అలాగే బాధిత రైతులు తో పాటు .ఏఐకేయం జిల్లా కన్వీనర్ మద్దిల రామారావు అగ్రహాము వ్యక్తము చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గత 20 నెలలుగా కార్గో ఎయిర్ పోర్ట్ కు మా భూములు ఇవ్వబోమని, కొన్ని తరాలుగా మా జీవితాలు ఈ భూములు మీద సాగాయని,,మా పిల్లలు భవిష్యత్తు కు ఇవే మూలాదారాలని పలు మార్లు స్తానిక ఎమ్మెల్యే గౌతు శిరీష కు , జిల్లా కలక్టర్ స్వప్నల్ దినకర్ కు వినతులు ఇస్తున్నా దాని ప్రక్కన ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు.. ప్రజలను ఒప్పించే దాంట్లో గల అంతర్యామమేమిటోనని ఆఖిల బారత కిసాన్ సభ (ఏఐకేయం) జిల్లా కన్వినర్ మద్దిల రామారావు ధ్వజ మెత్తారు.. స్తానిక ప్రజలు ఏఅభిప్రాయాన్ని కలిగి ఉన్నారో.. దాన్నే మీ పై అదికారులకు చెప్పాలి తప్ప.. మీరు ఒత్తిడి తెచ్చి ప్రజలను గందరగోళం చేయడం సరియైనది కాదని హెచ్చరించారు..కార్గో విమానాశ్రయం నిర్మాణానికి రైతులు భూములు ఇస్తున్నట్లు పాలకులు, అధికారులు చేస్తున్న ప్రకటనలు అవాస్తవమని.. తాము విమానాశ్రయం నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నా మని మందసా, వజ్రపుకొత్తూరు మండల రైతులు స్పష్టం చేస్తు న్నారు. శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులు మాట్లాడుతూ కొన్ని వార్తపత్రికల్లో కార్గో విమానాశ్రయం కోసం భూములు ఇవ్వ డానికి రాంపురం గ్రామ రైతులు ముం దుకు వచ్చారని ప్రకటిం చడాన్ని తాము పూర్తిగా ఖండిస్తు న్నామన్నారు. ఇటు వంటి తప్పుడు ప్రచారాలు ఇకనైనా మాను కోవాలని, భూములు ఇచ్చేది లేదని రైతులు స్పష్టం చేసారు. గత 20 నెలలుగా పచ్చని ఉద్దా న ప్రాంతం భూముల్లో కార్గో విమా నాశ్రయం నిర్మాణం చేపట్ట వద్దని అనేక విధాలుగా నిరసనలు తెలియజేస్తూనే ఉన్నా మన్నారు. వంశ పారంపర్యంగా వస్తున్న తమ భూము లలో నిత్యం ఆదాయం వచ్చే కొబ్బరి, జీడి మామిడి, పనస, ము నగ, మామిడి అలాగే మూడు పంటలు పండే పొలాలలో కూర గాయలు, ఆకుకూరలు పండించి కుటుంబాలతో బ్రతుకు తున్నామనిపేర్కొన్నారు. విమానా శ్రయం నిర్మాణం కోసం మా భూములను తీసు కొని కార్పొరేట్ కంపె నీలకు కట్టపెట్ట వద్దని, భూములనే నమ్ముకున్న రైతుల పొట్ట కొట్టవద్దని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తున్నాం.. గ్రామాలకు దూరంగా ఎక్కడైనా ప్రభుత్వ, అసైన్డ్ భూములు ఉంటే అక్కడ ఇటువంటి నిర్మాణాలు చేసుకోవాలని కోరారు. కార్గో ఎయిర్ నిర్మాణానికి మేము వ్యతిరేకం కాదని, ఇకనైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, రైతుల అభిప్రాయాలు పరిగణలోకి తీసు కోవాలని కోరుతూ ఉద్దానం ప్రాంతంలో కార్గో విమానాశ్రయం నిర్మాణాన్ని ముక్త కంఠంతో భాదిత రైతుల తరుపున వ్యతిరేకిస్తున్నామని ఏఐకేయం జిల్లా కన్వీనర్ మద్దిల రామారావు తెలిపారు...అలాగే కార్గో ఎయిర్ పోర్టు వ్యతిరేక ఉద్యమ కారులు అభ్యంతరము వ్యక్తము చేస్తున్నారు.. కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సిపిఐ ఎంఎల్ లిబరేషన్, అలాగే సిపిఐ ఎంఎల్ జనశక్తి రాష్ట్ర నేత కోనేరు రమేష్,న్యూడెమోక్రసీ పార్టీ నేతలు వంకల మాధవరావు , జుత్తు వీరస్వామి, పోతనపల్లి కుసుమ, హక్కుల సంఘం నేత పత్రి దానేష్, తదితర ప్రజాసంఘాలు కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణానికి వ్యతిరేకంగా ఉద్యమము చేస్తున్నారు..

# కాశీబుగ్గ ఉన్నత పాఠశాలలో చదివిన వారిలో 14 మంది విద్యార్థులు ఐఐటీ కు ఎంపిక పట్ల హర్షం ..

- హైస్కూల్ హెచ్ ఎం. చిన్నము నాయుడు వివరాలను ఇచ్చారు







**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో నీ పలాస కాశీబుగ్గ జడ్పీ హైస్కూల్ కు చెందిన 14 మంది విద్యార్థులు నూజివీడు శ్రీకాకుళం ఐఐటీలకు ఎంపికయ్యారని హెచ్ ఎం చిన్నమ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. నూజివీడు ఐఐటి కి పూజారి కీర్తిపండా,ఎల్ నిహార్ తమ్మినేని నవ్య శ్రీ, పూర్ణచంద్రరావు, ప్రతిభ పాత్రో,మనోజ్ కుమార్, మార్పు కీర్తనలు ఎంపిక అయ్యారు కాగా ఒంగోలు క్యాంపస్ కి భాగ్యలక్ష్మి తాళాసు సాయివర్షితలు ఎంపికయ్యారన్నారు. శ్రీకాకుళం క్యాంపస్ కి సింహాద్రి సహస్ర, పొట్నూరు వర్షిత్,జోగి సంగీత వెలమాన కార్తీక్, హాస్యా ఎంపికయ్యారని తెలిపారు. వీ రందరికి హెచ్ ఎం,ఉపాధ్యాయులు అభినందించారు..

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..పలువురికి గాయాలు...





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 14**తేదీ 14 ఆదివారం రోజు ఉదయం 11:15 సమయం లో యాదగిరిగుట్ట ఫ్లవర్ గార్డెన్ నుండి పాదాలకు వచ్చే దారిలో ఒక టాటా ఏస్ బండి డ్రైవర్ అజాగ్రత్త వల్ల అదుపుతప్పి డివైడర్ ను ఢీకొని బోల్తా పడిందన్న సమాచారం తెలుసుకొని పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి చూసి విచారించగా పాయని లక్ష్మణ్ తండ్రి నారాయణ వయసు (34) జిహెచ్ఎంసిలో పని చేస్తున్న వ్యక్తి జిహెచ్ఎంసి కి సంబంధించిన వాహన మైన టాటా ఏస్ లో అతని తోపాటు కుటుంబ సభ్యులు వేరే వ్యక్తులు యాదగిరి గుట్టకు స్వామివారి దర్శనం కి వచ్చి తిరుగు ప్రయాణం లో డ్రైవర్ లక్ష్మణ్ అజాగ్రత్త వల్ల వాహనం డివైడర్ కు ఢీకొని బోల్తా పడింది. వాహనం ముందు డ్రైవర్ పక్కన కూర్చున్న తప్పాటి నరసింహ తండ్రి జయరాములు వయసు (30) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. వాహనంలో ప్రయాణిస్తున్న పెంటి కృష్ణమూర్తి తండ్రి నారాయణ వయసు ఖస్రవ (48) , హరికంటి ధనుష్ తండ్రి రామాంజనేయులు వయసు (15) , హరికంటి దర్శిత తండ్రి రామాంజ నేయులు వయసు (9) , పెంటి మధుకృష్ణ తండ్రి రంగన్న వయసు (32) , హరికంటి రామాంజ నేయులు వయసు (44) డ్రైవర్ తో పాటు ఇంకా పలువురు వ్యక్తులకు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం అంబులెన్స్ ద్వారా భువనగిరి ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ఇట్టి సంఘటన పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన యాదగిరిగుట్ట ఇన్స్పెక్టర్ తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుడు ఎనగందుల లింగం గౌడ్ కన్నుమూత

- ఉద్యమ నాయకులు, ప్రజాప్రతినిధుల సంతాపం





**రాయికల్, జూన్ 14 (ప్రజావాణి):** రాయికల్ పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఎనుగందుల లింగం గౌడ్ గుండెపోటుతో ఆదివారం అకాల మరణం చెందారు. ప్రజా ఉద్యమాలలో సుపరిచితులైన లింగం గౌడ్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కమిటీలో కీలక బాధ్యతలు నిర్వహించారు. స్వరాష్ట్ర కాంక్షను అప్పటి ప్రభుత్వాలకు వినిపించడంలో ఆయన కృషి నిర్వచనీయం. ఎల్ఐసి ఏజెంట్‌గా వేలాది మందికి జీవన భద్రత కల్పించిన ఆయన సేవలు చిరస్మరణీయం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాయికల్ పట్టణానికి చెందిన ఆయన సతీమణి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సేవలందించారు. లింగం గౌడ్ మరణవార్త విని ఉద్యమకారులు, ప్రజా నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు. జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# ప్రైవేట్ పాఠశాలల యొక్క పుస్తకాల విక్రయ దంధను ఆపాలి,:

- భూక్యా .రాంబాబు గిరిజన శక్తి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,..



**బూర్గంపాడు మండలం/ ప్రజావాణి/జూన్14...** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో కొనసాగుతున్న పుస్తకాలు, నోట్ బుక్స్,యూనిఫాంలు,బ్యాగులు, షూస్ విక్రయాల దందాపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గిరిజన శక్తి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్యా రాంబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం బూర్గంపాడు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ లో విద్యార్థుల,తల్లిదండ్రులను బలవంతంగా స్కూల్ యాజమాన్యం సూచించిన షాపుల నుంచి పుస్తకాలు,స్టేషనరీ సామాగ్రి కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్లో లభించే పుస్తకాలంటే 30 నుంచి 60 శాతం వరకు అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా కొన్ని పాఠశాలలో తమ లోగో తో పుస్తకాలు ముద్రించి అధిక ధరలకు విక్రయిస్తున్నారని పాత పుస్తకాలను కూడా కొత్తవిగా చూపించి అమ్ముతున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఒక్కోవిద్యార్థి పై సంవత్సరానికి ?8,000 నుంచి 15000 వేల రూపాయల వరకు పుస్తకాలు నోటుబుక్ స్టేషనరీ పేరుతో అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్మిషన్ లేని ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రేపటి నుంచి అన్ని ప్రైవేట్ స్కూల్స్‌లో ప్రత్యేకత తనిఖీలు నిర్వహించి అక్రమ వసూళ్లు మరియు పుస్తకాల దందాను అరికట్టాలని విద్యాశాఖ ఆధికారులనుకోరారు. ప్రైవేట్ పాఠశాలలు విద్యను అందించే కేంద్రాలుగా ఉండాలి గాని వ్యాపార సంస్థలు కాకూడదన్నారు. విద్యను లాభార్జన సాధనంగా, మార్చడం సమాజానికి హానికరం అన్నారు. తల్లిదండ్రులు కూడా మేలుకొని తమహక్కులకోసం, తమపిల్లల భవిష్యత్తు కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**చిలుకూరు జూన్14(ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రంలోని జాతియ రహదారిపై మునగాల మండలం గణపవరం గ్రామానికి చెందిన గోపిరెడ్డి కోటిరెడ్డి 38 సంవత్సరములు లారీ క్లీనరు హోటల్ యందు టిఫిన్ చేసుకొని తిరిగి లారీ వద్దకు వెళ్ళుటకు రోడ్డు దాటుతుండగా కోదాడ వైపు నుండి మిర్యాలగూడెం వైపుకు వెళ్ళుచున్న మిర్యాలగూడ డిపోకు చెందిన బస్సు డ్రైవరు అతివేగంగా అజాగ్రత్తగా నడిపటంతో గోపిరెడ్డి కోటిరెడ్డి కి తలకు,శరీర భాగంలో బలమైన గాయాలు తగలటంతో వేంటనే హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళగా చికిత్స పొందుతూ చనిపోయినాడు. మృతుని అన్న గోపిరెడ్డి సంజీవరెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినారు.

సోమవారం ,
జూన్ 15, 2026
మన సమస్య ప్రజావాణి తెలుగు డైలీ



## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**రాయికల్, జూన్ 14 (ప్రజావాణి):** రాయికల్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. పాఠశాలలో గడిపిన మధుర క్షణాలు, విద్యాభ్యాసానికి సంబంధించిన అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకుంటూ జీవితంలో ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. పూర్వ విద్యార్థులు తమ ప్రస్తుత జీవన ప్రయాణం, ఉద్యోగాలు, సాధించిన విజయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగగా ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహుడిని దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి...







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 14**ఆదివారం రోజు సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడి ఘంటం నరసింహ యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహుడిని కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తికి ఆలయ అధికారులు , ప్రధాన అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి వారి/అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు , వేదపండితులు వేదా ఆశీర్వచనం అందించి , స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి స్వామివారి ప్రసాదంతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ ప్రాంగణంలో కొంతసేపు గడిపిన న్యాయ మూర్తి భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులతో మాట్లాడారు. దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి , నిర్వహణ పై సంతృప్తి వ్యక్తం చేశారు. లక్ష్మీ నరసింహ స్వామివారి ని దర్శించుకోవడం మా అదృష్టమని పేర్కొన్నారు.

## ఎస్సారెస్పీ కెనాల్ నుండి మట్టి పిచ్చి మొక్కలు తీసి భూమిలో వేశారంటూ రైతు ఆవేదన





**ప్రజావాణి శాయంపేట :** మండలం మైలారం గ్రామానికి చెందిన పల్లెబోయిన సారయ్య కు చెందిన భూమిలో ఎస్సారెస్పీ కెనాల్ కు సంబంధించిన ముళ్ళ చెట్లు మట్టి వదిలేసి వెళ్లారు ఇటీవల ఎస్సారెస్పీ కెనాల్ ను శుభ్రపరిచే క్రమంలో అందులో ఉన్న మట్టి చెట్లను తనకు సంబంధించి సాగు చేస్తున్న పట్టా భూమిలో పెద్దపెద్ద ముళ్ళ పొదలను వృక్షాలను, మట్టిని పోసారని. రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వర్షాకాలం స్టార్ట్ అయిన సందర్భంలో విత్తనాలు పెట్టుకునే సమయంలో మట్టి ముళ్ళపొదలు వేసి పంట వేయకుండా అలాగే వదిలి వెళ్ళాడు వెంటనే సంబంధిత అధికారులు కాంట్రాక్టర్స్ స్పందించి నష్టపరిహారం చెల్లించాలని రైతు పల్లెబోయిన సారయ్య డిమాండ్ చేస్తున్నాడు

## వర్షం కోసం రైతన్న ఎదురుచూపులు

- రుతుపవనాలు వచ్చిన జాడ లేని వాన
- దంచి కొడుతున్న ఎండలు

**పరకాల,జూన్14 - ప్రజా వాణి** పరకాల డివిజన్ లో వ్యవసాయం పూర్తిగా వర్ష దారంపై ఆధారపడి ఉంటుంది. కొన్ని సంవత్సరాల నుండి రుతుపవనాలు ఊరించుకుంటూ జూన్ చివర జూలై వరకు వర్షాలను ఇస్తున్నాయి. ప్రస్తుత సంవత్సరం రుతుపవనాలు కూడా ముందుగానే రావడంతో రైతులు సంతోష పడ్డారు. ఇదే ఊపులో పలుచోట్ల విత్తనాలు కూడా వేశారు. అయితే వారం నుండి వర్షాలు కురవకపోవడం, ఎండల తీవ్రత పెరగడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

వర్షం కోసం ఎదురుచూపులు

గత వారంలో వర్షం కురవడంతో రైతులు పొలం పనులు ప్రారంభించారు. దీనిలో భాగంగా పలుచోట్ల విత్తనాలు కూడా నాటారు. ఇదే ఇప్పుడు వారి పాలిట శాపంగా మారింది. వారం నుండి ఎండ తీవ్రత పెరగడంతో వర్షాలు ముఖం చాటేసాయి. దీంతో విత్తనాలు నాటిన రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు.

రుతుపవనాలు వచ్చిన జాడ లేని వాన

వాతావరణ శాఖ అధికారులు ఇప్పటికే రాష్ట్రంలో ఋతుపవనాలు విస్తరించాయని పలుమార్లు ప్రకటించారు. అయితే వాన జాడ కనిపించడం లేదు. దీంతో ప్రజలు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. విత్తిన విత్తు కూడా నష్టపోయే అవకాశాలుండటంతో వారు ఆందోళన చెందుతున్నారు.

దంచి కొడుతున్న ఎండలు

సాధారణంగా మే నెలలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండాలి. కానీ ప్రస్తుత సంవత్సరం దానికి భిన్నంగా కనిపించింది. గత వారం కురిసిన వర్షం ఆగిపోవడంతో పాటు ఎండ తీవ్రత పెరిగింది. శనివారం 40 డిగ్రీలుగా నమోదైన ఉష్ణోగ్రత గురు,శుక్రవారం కూడా అదే స్థాయిలో నమోదైంది రానున్న 4 నుండి 5 రోజులు ఇదే తీవ్రత కొనసాగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏది ఏమైనా ఎండతో ప్రజలు పరేషాన్ అవుతున్నారు.

## ప్రపంచ విప్లవకారుడు చేగువేరా స్ఫూర్తితో యువత ముందుకు రావాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్




**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 14:**ప్రపంచ విప్లవ వీరుడు చేగువేరా 98వ జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ (స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ చేగువేరా జీవితం పోరాటాలకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. సామాజిక అసమానతలు, పేదరికం, దోపిడీకి వ్యతిరేకంగా ఆయన జీవితాంతం పోరాడారని, క్యూబా విప్లవంలో కీలక పాత్ర పోషించి ప్రపంచవ్యాప్తంగా యువతకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. వ్యక్తిగత సుఖసౌకర్యాలను త్యజించి ప్రజల హక్కుల కోసం అంకితభావంతో పనిచేసిన మహనీయుడు చేగువేరా అని కొనియాడారు. ఆయన ఆలోచనలు, ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. విద్య, ఉపాధి, సమానత్వం కోసం విద్యార్థులు చైతన్యవంతంగా ముందుకు రావాలని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించే ధైర్యం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మామిడిపల్లి అరవింద్, జిల్లా నాయకులు గంప నరేష్, సాయిచరణ్, మారుతి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాశీబుగ్గ కిడ్నీ ఆసుపత్రి లో వైద్యము కోసము వచ్చే రోగులకు ఇచ్చే ఆహారములో అవినీతి?

- కాంట్రాక్టర్ కంటికి కనపడం కుండా ఆహార అర్థిక దోపిడి చేస్తున్నారు..
- ప్రభుత్వ కిడ్నీఆసుపత్రిలో రోగులకు ఇచ్చే ఆహారములో అవినీతి?
- రోగులకు ఇచ్చే ఆహారములో అవినీతి జరుగుతుంది
- గుత్తేదారునీ ఆర్థిక దందా మూత్ర పిండాల ఆసుపత్రి లో జరుగుతుంది..
- పట్టించు కోని కిడ్నీ ఆసుపత్రి వంట నిర్వహకులు
- కోట్ల రూపాయల అవినీతి జరిగేందుకు ఆస్కారం ఉంది










**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో ఎంతో ప్రష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కిడ్నీ ఆసుపత్రిలో వైద్యము రోగులకు అందే విషయము పై కొన్ని ఆరోపణలు ఉన్నాయి. అయితే కిడ్నీ ఆసుపత్రి కు వచ్చే రోగులకు వారికి తోడుగా వచ్చే వారికి సర్కారు అందించే భోజనము అలాగే ఉదయము టిఫిన్ కు సంబంధించి అందించాల్సిన కాంట్రాక్టర్ నిబంధనలు అమలు చేయడం లేదు.. దీంతో కిడ్నీ ఆసుపత్రిలో రోగులకు అందించే ఆహారము పై అనుమానాలు వ్యక్తము అవుతున్నాయి.రోగులు కడుపు కొట్టి జేబులు నింపుకుంటున్న గుత్తేదారుడు ?కిడ్నీ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ పేసెంట్లకు మెరుగైన ఆహారం అందక ఇబ్బంది పడుతున్న బాదితులు ..పలాసలో 200"పడకల కిడ్నీ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ కు ఉద్దానం ప్రాంత కిడ్నీ బాధితులతో పాటు ఆంధ్ర ఒడిస్సా తీరా ప్రాంతాల నుండి కిడ్నీ సమస్యలతో బాధ పడుతూ పలాస కిడ్నీ సూపర్ స్పెషాలిటి రీసెర్చ్ సెంటర్ హాస్పిటల్లో జాయిన్ అవుతున్నారు. హాస్పత్రిలో జాయిన్ అయ్యిన కిడ్నీ బాధితులకి నాణ్యమైన ఆహారం కరువైంది. మధ్యాహ్నం రాత్రి భోజనాల్లో సగం అన్నం పెట్టడం,రోజు ముదిరిన కూరగాయలతో వంటకాలు చేసి చింతపండు చారుతో భోజనలు పెడుతున్నారనీ బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు..రోజు ఉదయం కాంట్రాక్టర్ గ్రూప్ వండి ఇస్తున్న ఉప్మాలో ఓ పక్క సగం అరకొర ఉప్మా పెడుతూ మరోపక్క నాణ్యత లోపంతో పేసెంట్స్ తినలేని పరిస్థితి ఏర్పాడటం వలన పేసెంట్స్ ఎన్నో తీవ్ర ఇబ్బందులుకి గురువుతున్నారు. ఇదేమిటని అడిగిన పేసెంట్ తాలూకా వారికీ తిరిగి హేచ్చరిస్తున్నారనన్నఆరోపణలు ఉన్నాయి .ఎవరికీ చెపుకుంటావో చెప్పుకో ఎం చేసుకుంటావో చేసుకో అంటూ పేసెంట్ తాలుకా వారికీ అంటూన్నారు. పేసెంట్ చేసేదేమి లేక ఎంతో దూరం నుండి నమ్ముకొని పలాస కిడ్నీ సూపర్ స్పెషాలిటి కిడ్నీ రీసెర్చ్ సెంటర్ హాస్పిటల్ కు వచ్చామంటూ వాపోయారు. పేసెంట్లకు మెరుగైన ఆహారం అందివ్వల్సిన కాంట్రాక్టర్స్ ఇలా అడ్డా దోపిడికి పాల్పడుతూ పేసెంట్ తినే తిండినీ కొట్టి జేబు నింపుకుంటూ తినే తిండిలో తూట్లు పొడుస్తూ తాము వేసిందే తినాలి అంటున్న కాంట్రాక్టర్స్ గ్రూప్ పని తీరు వైనం చూసి పేసెంట్స్ షాక్ కి గురువుతున్నారు.ప్రభుత్వం వారు ప్రతి పేసెంట్ కోసం వైద్యం కోసం ఎంతో ఖర్చు చేస్తుంది.గత ప్రభుత్వంలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అధికారం లేనప్పటి నుండి ఎన్నో ఉద్యమాలు చేస్తూ అధికారం వచ్చాక ప్రజా సంఘాలతో కలిసి శ్రీకాకుళం జిల్లా ఉద్దాన ప్రాంత కిడ్నీ బాధితుల కోసం ప్రత్యేకంగా 200"పడకల కిడ్నీ సూపర్ స్పెషాలిటీ రీసెర్చ్ సెంటర్ హాస్పిటల్ నిర్మాణం జరిపారు ఇందులో అందరి కృషి ఉన్నప్పటికీ ఇలా పేసెంట్ తినే తిండిలో జరుగుతున్న దోపిడీపై చింతిస్తున్నారు.తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి చర్యలు తీసుకోని నాణ్యమైన భోజనాని అందిస్తారని కోరుకుంటున్నారు. ఇప్పటి కైన ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని ఇక్కడ జరిగే అవినీతి పై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

## జగన్నాధ సాగర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే గౌతు శిరీష







**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లా పలాస మున్సిపాలిటీ పరిధిలోని ప్రముఖ జగన్నాథ్ సాగర్ గట్టు ఎట్టకేలకు అభివృద్ధి దిశగా పయనిస్తోంది. స్థానిక ప్రజల చిరకాల కోరిక మేరకు.. జగన్నాథ్ సాగర్ గట్టును సుందరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ముమ్మర ప్రయత్నాలు షురూ చేశారు.ఇందులో భాగంగా.. పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుతో కలిసి ఆదివారము జగన్నాథ్ సాగర్ గట్టు పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సుందరీకరణ పనులపై అధికారులతో సమీక్షించారు.అనంతరం ఎమ్మెల్యే గౌతు శిరిష మాట్లాడుతూ.. జగన్నాథ్ సాగర్ గట్టును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, రేపటి నుంచే (సోమవారం నుంచి) ఈ అభివృద్ధి పనులను లాంఛనంగా ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ పనులు ఎట్టకేలకు పట్టాలెక్కనుండటంతో పలాస పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా అలువాల శ్రీనివాస్



**చెన్నారావుపేట జూన్ 14 ప్రజావాణి** నర్సంపేట మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పాత ముగ్ధంపురం ఉపసర్పంచ్ అలువాల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు దండా నరేష్ ఆదేశాల మేరకు ఆదివారం నర్సంపేటలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, దారావత్ సురేందర్, ప్రధాన కార్యదర్శి మడతలపాటి ఆనంద్, దుగ్గొండి మండల అధ్యక్షుడు రవిల సమక్షంలో ఈ ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. మండలంలోని ఉపసర్పంచుల సమస్యల సాధనకు, గ్రామాల్లోని స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని భరోసా ఇచ్చారు.

## రక్తదాతలను సన్మానించిన గుండెపంగు రమేష్



**కోదాడ, జూన్ 14/ ప్రజావాణి** ప్రపంచ రక్త దాతలు దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం కోదాడ పట్టణంలోని స్థానిక అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద సూర్యాపేట జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో రక్తదానంపై విశేష కృషి చేస్తున్న రక్తదాతలను గుర్తించి వారిని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నివేళలా ముందుండి రక్త దానం చేయిస్తూ ఎందరినో ప్రాణాల నుంచి కాపాడుతున్న వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ వారందరి సేవలకు గుర్తించి వారిని కోదాడ పట్టణ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పాస్టర్ యేషయ్య చేతుల మీదుగా వారిని సత్కరించడం జరిగిందని సూర్యాపేట జిల్లా చిరంజీవి యూత్ అధ్యక్షులు రమేష్ తెలిపారు. రక్తదానంలో విశేష సేవలు ఇచ్చిన వారిని సత్కరించిన వారిలో ఎంబిఎం ట్రస్ట్ వ్యవస్థాపకులు మాతంగి సురేష్, స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చారుగుండ్ల రాజశేఖర్, ఏ వన్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు షేక్ నజీర్, కుడుముల రాంబాబు, గుండెపంగు.రవి, షేక్ హుస్సేన్, చిత్తలూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఏ ప్రక్రియ పై జూమ్ మీటింగ్...

- పాల్గొన్న భువనగిరి ఎంపీ..
- పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్.
- చామల కిరణ్ కుమార్ రెడ్డి..పోత్నక్ ప్రమోద్ కుమార్.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 14**ఆదివారం రోజు తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నట్రాజన్ , తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై బూత్ లెవెల్ ఏజెంట్ల పై ప్రక్రియ , బి ఎల్ ఏ ప్రక్రియ పై జూమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ జూమ్ మీటింగ్ లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొనడం జరిగింది. జూమ్ మీటింగ్ ద్వారా పిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ఎప్పటికప్పుడు పర్య వేశించాలి. ఈనెల 25 తారీకు నుంచి ప్రారంభం అవుతుందని , అందరూ అప్రమత్తంగా ఉంటూ ఓట్లను ఎప్పటికప్పుడు పర్యవేశించాలిని , తమిళ నాడు , పశ్చిమబెంగాల్ లో బిజెపి చేస్తున్న ఎస్ఐఆర్ పేరు మీద నిజమైన కాంగ్రెస్ ఓటర్లను ఎరివేసే ప్రక్రియ చేస్తున్న బిజెపి. బిఎల్ఎలో బూత్ లెవెల్ ఏజెంట్లు పకడ్బందీగా పని చేస్తూ ఎస్ఐఆర్ ను పర్యవేశించి అధికారులతో బిఎల్ఓతో బిఎల్ఏ కోఆర్డి నేట్ చేయాలి. జిల్లా కలెక్టరేట్ లో బిఎల్ఏ ఒకరిని నియ మించడం జరిగింది. వారికి అనుసంధానంగా మరో ముగ్గురిని నియమించడం జరిగింది. కలెక్టర్ కార్యాలయంలో పర్య వేక్షించడానికి ఎస్ఐఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ తో ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం బిఎల్ఎల ట్రైనింగ్ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు యశస్విని రెడ్డి , జనగాం జిల్లా డిసిసి అధ్యక్షులు లకావత్ ధన్వంతి , ఈనెల 5వ తేదీన పూర్తి చేస్తామన్నారు. మండల కమిటీలను కూడా పూర్తి చేశాం , మండల స్థాయిలో బిఎల్ఎల ట్రైనింగ్ నిర్వ హిస్తున్నామని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ ప్రమోద్ కుమార్ తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్లో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కీలక నిర్ణయాలు : ప్రజా బిజెపి నేత సోమిశెట్టి మల్లికార్జున



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు జూన్ 14 (ప్రజావాణి)** వికసిత గ్రామాల సాధన లక్ష్యంగా గ్రామపంచాయతీలను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, వికసిత్ భారత్ రాంజీ పథకంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోనికేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంపై శ్రీశైల మండల ఉపాధ్యక్షుడు సోమిశెట్టి మల్లికార్జున హర్షం వ్యక్తం చేశారు, వి బి జి రామ్ జి పథకం కింద కేంద్ర ప్రభుత్వం 2026 2027 ఆర్థిక సంవత్సరానికి 7700 కోట్లు పైగా నిధులు కేటాయించిందని, రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 40% కింద 5500 కోట్లు కలిపి విలువైన గ్రామీణ అభివృద్ధికి నిధులు కేటాయించింది, కేవలం గ్రామాల అభివృద్ధికి మాత్రమే ఈ నిధులు కేటాయించడం విశేషం, ఈ నిధులు ఎక్కడ దుర్వినియోగం కాకుండా పూర్తి పారదర్శకంగా పంచాయితీ ఇలా అభివృద్ధికి కృషి చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయని, గతంలో 2019 నుంచి 2024 వరకు పంచాయతీలకు వచ్చిన వేలకోట్ల నిధులు ఎటు మళ్ళించారు తెలియని పరిస్థితిలో ఈ కీలకమైన నిర్ణయం తీసుకున్నారు, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని 16వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాలు, అంతర్గత రహదారులు, తడి పొడి చెత్త నుండి వేరు చేయడం వంటి కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ 2026 2027 నుండి 203శ 2031 వరకు 16,627 కోట్లు విడుదలకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా విడుదల చేయనుండటంపై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధిలో దూసుకుపోతుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ లకు మహర్దశ ,

# సంగారెడ్డి నేటివ్ ఇండియా టీవీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆత్మీయ సమ్మేళనం

- వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి: రాష్ట్ర అధ్యక్షుడు తనుగుల జితేందర్

**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి ప్రతినిధి జూన్ 14**:సంగారెడ్డి పట్టణంలోని నేటివ్ ఇండియా టీవీ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TYJF) ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి TYJF రాష్ట్ర అధ్యక్షుడు తనుగుల జితేందర్ ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని ప్రజలకు చేరవేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని అన్నారు. అయితే ప్రస్తుతం అనేక మంది వర్కింగ్ జర్నలిస్టులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్య భద్రత, ప్రయాణ సౌకర్యాలు వంటి అనేక ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తిపరమైన భద్రత కోసం తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తోందని జితేందర్ స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే దిశగా సంస్థ ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి నేటివ్ ఇండియా ఫోరమ్ చైర్మన్ బీరయ్య యాదవ్, యువజన సంఘాల అధ్యక్షుడు మరియు అందోల్ మున్సిపల్ వాయిస్ చైర్మన్ సత్యనారాయణ (చిట్టిబాబు) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో ౕజీఖీ యూనియన్ సభ్యులకు ఐడీ కార్డులను అందజేశారు. అలాగే వెల్నెస్ హాస్పిటల్ ప్రతినిధులు జర్నలిస్టులకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. యువ జర్నలిస్టులు నైతిక విలువలను పాటిస్తూ వృత్తిలో ముందుకు సాగాలని, సమాజానికి బాధ్యతాయుతమైన సమాచారాన్ని అందించాలని జితేందర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆకాష్, బోయిన శేఖర్, లక్ష్మణ్, అశోక్, నరేష్, అబూబకర్, TYJF రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. వెంకటేశం, చీూ ఛానల్ ఎండీ నర్సింలు, మెదక్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ చారి, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్ శ్రీ, సంగీత, బి. శ్రీనివాస్, బోయిని కృష్ణ, మంజుల, నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ జలీల్‌తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు, రాష్ట్ర మరియు జిల్లా స్థాయి నాయకులు, యూనియన్ సభ్యులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు












## జన్నారం ఎస్సైపై చర్యలు తీసుకోవాలని బాధితుడి వినతి

**ప్రజావాణి జన్నారం** జన్నారం, ఖానాపూర్ నియోజకవర్గం: జన్నారం మండలం ధర్మారం గ్రామానికి చెందిన దుర్గం లింగేశ్వర్ తనకు జరిగిన అన్యాయం, దాడి, దౌర్జన్యం మరియు చంపుతానని బెదిరింపుల విషయమై జన్నారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.తాను చేసిన ఫిర్యాదుపై జన్నారం ఎస్సై స్పందించకపోవడం తో ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం లేదని, ఫిర్యాదులను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ఈ నేపథ్యంలో జన్నారం ఎస్సై విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించారని, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచారని, పౌరుల హక్కులను ఉల్లంఘించారని పేర్కొంటూ సంబంధిత అధికారులకు, రాష్ట్ర డీజీపీకి మరియు ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.అలాగే జన్నారం ఎస్సైపై లోతైన విచారణ జరిపించి, ఆరోపణలు నిజమని తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే విధుల నుండి సస్పెండ్ చేయాలని కోరారు. తన ఫిర్యాదుపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధితుడికి న్యాయం చేయాలని ప్రభుత్వం మరియు పోలీస్ ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేశారు.ప్రజల భద్రత, హక్కుల పరిరక్షణకు పోలీస్ శాఖ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్థానికులు కూడా అభిప్రాయపడుతున్నారు.



# భారీ వర్షం బీభత్సం

- కొండాపూర్ మండలం అతలాకుతలం
- కూలిన ఇళ్లు -- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు..
- యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు
- గ్రామాల్లో పర్యటించిన తహసీల్దార్ అశోక్..

**కొండాపూర్, జూన్ 14(ప్రజావాణి)**:శనివారం కురిసిన భారీ వర్షం, ఈదురుగాలుల ప్రభావంతో కొండాపూర్ మండలంలోని పలు గ్రామాలు తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. పలుచోట్ల ఇళ్లు కూలిపోగా, రహదారులపై భారీ చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో అనేక గ్రామాల్లో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయి ప్రజలు రాత్రంతా చీకట్లలో గడపాల్సి వచ్చింది.వర్షం కారణంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. ఆదివారం ఉదయం తహసీల్దార్ అశోక్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో కూలిన ఇళ్లను పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం గోపులారం గ్రామంలో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలను పరిశీలించి మరమ్మతు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.మండలంలోని పలు గ్రామాల్లో చెట్లు కూలడం, ఇళ్లు దెబ్బతినడం, విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వంటి సమస్యలను గుర్తిస్తూ తహసీల్దార్ ఆయా శాఖల అధికారులతో కలిసి గ్రామాల వారీగా పర్యటించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, రహదారులపై పడిన చెట్ల తొలగింపు, బాధితులకు తక్షణ సహాయం అందించే చర్యలను పర్యవేక్షించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్ అశోక్.

ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ, వర్షాలు మరియు ఈదురుగాలుల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడవద్దని, తెగిపోయిన విద్యుత్ తీగలు, విద్యుత్ పరికరాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

నష్టానికి పరిహారం -- ప్రభుత్వానికి నివేదిక

భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. బాధితులకు నష్టపరిహారం అందించడంతో పాటు, దెబ్బతిన్న మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో గోప్లారం సర్పంచ్ మహేశ్వరి సతీష్, ఆయా గ్రామాల సర్పంచులు, రెవెన్యూ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.





## కలుషిత మంచినీటి సరఫరాపై ప్రజల ఆందోళన అధికారులు వెంటనే స్పందించాలని స్థానికుల విజ్ఞప్తి





**ప్రజావాణి శాయంపేట** మండల కేంద్రంలో మంచినీటి సరఫరాపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ఉన్న వాటర్ ట్యాంక్ నుంచి సరఫరా అవుతున్న తాగునీటిలో బురద, మురికి నీరు వస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రతిరోజూ నీటి సరఫరా సమయంలో స్వచ్ఛమైన తాగునీటికి బదులుగా మురికి నీరు వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం ప్రభుత్వంపై ఆధారపడుతున్న కుటుంబాలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయనే భయాందోళనకు గురవుతున్నాయి. కలుషిత నీరు తాగడం వల్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వాటర్ ట్యాంక్ నిర్వహణ, పైపులైన్ల పరిస్థితి, నీటి శుద్ధి ప్రక్రియపై సంబంధిత అధికారులు వెంటనే పరిశీలన చేపట్టి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛమైన తాగునీరు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని మండల ప్రజాప్రతినిధులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మురికి నీటి సమస్యను పరిష్కరించి, శాయంపేట ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ అంశం మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది.

## అనారోగ్య బాధితుడికి రూ.2 లక్షల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



**కొండాపూర్ జూన్ 14 (ప్రజావాణి)**:మండల పరిధిలోని తొగర్‌పల్లి గ్రామానికి చెందిన నీమూరి ప్రశాంత్ కుమార్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు భారీగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి రూ.2 లక్షల విలువైన ఎల్ ఓ సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు.సదాశివపేటలోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, పార్టీ జనరల్ సెక్రటరీ గోవర్ధన్ రెడ్డి, సదాశివపేట మండల పార్టీ అధ్యక్షుడు గొల్ల అంజన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల రవి, సైదాపూర్ సర్పంచ్ రామగౌడ్, మాజీ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, టెంటు బాలు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, రచిత్, గంగయ్య, అమీర్, హానక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు గోక శశికళ యాదవరెడ్డికి ఘన సన్మానం





**పటాన్చెరు , జూన్14 (ప్రజావాణి)** :పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని బీరంగూడ డివిజన్‌లోని బృందావన్ కాలనీ, ఓడీఎఫ్ కాలనీ వాసులు తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు గోక శశికళ యాదవరెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. ఇటీవల మహిళా కమిషన్ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాలనీ ప్రతినిధులు ఆమెకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గోక శశికళ యాదవరెడ్డి మాట్లాడుతూ, మహిళల హక్కుల పరిరక్షణ, వారి భద్రత, సంక్షేమం కోసం మహిళా కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.కాలనీల అభివృద్ధి, మహిళా సాధికారత, యువతకు అవకాశాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.మహిళా సాధికారత కోసం ఆమె చేపట్టనున్న కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అనిరుద్ రెడ్డి, కాలనీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యశోద ఇంటెలిజెన్స్ సదస్సులో పాల్గొన్న ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**మన సమగ్ర ప్రజావాణి జూన్ 14 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద ఆస్పత్రిలో నిర్వహించిన ఆరోగ్య రంగంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సదస్సు" (ఏఐ ఇన్ హెల్తకేర్ 2.0 -- పవరింగ్ ప్రేసిషన్ ఒ పర్సనాలిజింగ్ కేర్ ) ముగింపు కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వైద్యరంగ చరిత్రలోనే అత్యంత కీలకమైన పరివర్తన దశలో ప్రపంచం ఉందన్నారు. ఇప్పటివరకు వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స అందించడంపైనే వైద్య వ్యవస్థ దృష్టి కేంద్రీకృతమై ఉండేదని, అయితే ప్రస్తుతం కృత్రిమ మేధస్సు, జీనోమిక్స్, అత్యాధునిక నిర్ధారణ సాంకేతికతలు, డిజిటల్ హెల్త్ పరిజ్ఞానం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించడం, నివారించడం, ప్రతి వ్యక్తికి తగిన చికిత్సను అందించడం సాధ్యమవుతోందని పేర్కొన్నారు.కృత్రిమ మేధస్సు ఎంతటి అద్భుతమైన సాంకేతికత అయినా, దాని అంతిమ లక్ష్యం ప్రజల జీవితాలను మెరుగుపరచడమే కావాలని మంత్రి స్పష్టం చేశారు. ఆర్థిక సామర్థ్యంతో సంబంధం లేకుండా ప్రతి పౌరునికి వేగవంతమైన, నాణ్యమైన, అందుబాటు ధరలో వైద్య సేవలు పొందేందుకు ఉపయోగపడితేనే ఆ సాంకేతికత తన లక్ష్యాన్ని చేరుకున్నట్టవుతుందని అన్నారు. హైదరాబాద్ ఇప్పటికే ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, వ్యాక్సిన్ తయారీ, వైద్య పరిశోధనల్లో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని పేర్కొన్న మంత్రి, ఇప్పుడు ఆరోగ్య రంగంలో కృత్రిమ మేధస్సు పరిష్కారాల అభివృద్ధికి కూడా ప్రపంచ కేంద్రంగా ఎదిగే అన్ని అవకాశాలు తెలంగాణకు ఉన్నాయని విశ్వాసం వ్యక్తం చేశారు.వైద్య విద్యలో సాంకేతిక విప్లవానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, హైబ్రిడ్ బోధన, సిమ్యులేషన్ ల్యాబ్స్, అత్యాధునిక శిక్షణా సదుపాయాలను ఏర్పాటు చేస్తూ భవిష్యత్ వైద్యులను ఏఐ యుగానికి సిద్ధం చేస్తున్నామని చెప్పారు.ప్రభుత్వ వైద్యరంగంలో ఇప్పటికే కృత్రిమ మేధస్సు ఆధారిత పలు కార్యక్రమాలు అమలులో ఉన్నాయని మంత్రి వెల్లడించారు. ఎక్స్‌రే చిత్రాల ఏఐ ఆధారిత విశ్లేషణ, సెప్సిస్‌ను ముందుగానే గుర్తించే వ్యవస్థలు, ఫ్యాటీ లివర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించే సాంకేతికతలను ప్రభుత్వ








ఆరోగ్య వ్యవస్థలో ప్రవేశపెడుతున్నామని తెలిపారు.రాబోయే రోజుల్లో జిల్లా ఆస్పత్రుల్లో కూడా ఏఐ ఆధారిత వ్యాధి నిర్ధారణ వ్యవస్థలను విస్తృతంగా అమలు చేసి, నిపుణుల వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాల్లో కూడా అత్యున్నత స్థాయి వైద్య సేవలను ప్రజలకు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు."ప్రతి జిల్లాలో, ప్రతి ప్రభుత్వ హాస్పిటల్ లో , ప్రతి పేద కుటుంబానికి అత్యాధునిక వైద్య సేవలు అందాలన్నదే మా సంకల్పం. కృత్రిమ మేధస్సు వైద్యులను భర్తీ చేయదు... వారి సామర్థ్యాన్ని మరింత పెంచుతుంది. సాంకేతికత వైద్యుల చేతుల్లో ప్రజల ప్రాణాలను కాపాడే శక్తివంతమైన సాధనంగా మారాలి" అని మంత్రి అన్నారు.విజన్--2047 లక్ష్యాల దిశగా తెలంగాణ ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ, చికిత్స ఆధారిత వ్యవస్థ నుంచి నివారణ ఆధారిత ప్రజారోగ్య వ్యవస్థగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కృత్రిమ మేధస్సు, జీనోమిక్స్, ప్రిసిషన్ మెడిసిన్ ద్వారా ప్రతి రోగికి వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణమైన వ్యక్తిగత వైద్య సేవలు అందించే దిశగా ప్రపంచం ముందుకు సాగుతోందని, తెలంగాణ కూడా అదే దిశగా వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఆరోగ్యరంగంలో పరిశోధనలు, స్టార్టప్‌లు, నూతన ఆవిష్కరణలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, ప్రజల ప్రయోజనాలను కాపాడే బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు వినియోగానికి అవసరమైన విధానాలను రూపొందిస్తామని తెలిపారు.కృత్రిమ మేధస్సు ఎంత శక్తివంతమైనదైనా, మానవీయ విలువలు, వైద్యుల అనుభవం, రోగుల పట్ల కరుణ, సేవాభావానికి ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదని మంత్రి పేర్కొన్నారు.ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వాహకులను మంత్రి అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైద్య నిపుణులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఆరోగ్యరంగ భవిష్యత్తుపై విస్తృత చర్చలకు అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో దేశ విదేశాలకు చెందిన వైద్య నిపుణులు, పరిశోధకులు, సాంకేతిక రంగ ప్రతినిధులు, అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, ఆరోగ్య రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నాయకులు

**ముదిగొండ జూన్ 14 ప్రజావాణి ప్రతినిధి** ముదిగొండ మండల పరిధిలోని వల్లాపురం గ్రామ నివాసి అయిన చాట్ల కిరణ్-కృష్ణవేణి దంపతుల కుమార్తె చాట్ల లాస్య పుష్పలంకరణ ఓణీల వేడుక కార్యక్రమానికి స్థానిక వల్లాపురం గ్రామ సర్పంచ్ బాజా కవిత శ్రీనివాస్ రావు దంపతులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాలి బాల కృష్ణ, జీవన్, నరసింహమూర్తి, కిషోర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు నల్లమోతు రమణ, గాలి నరసింహారావు, అమ్మపేట అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు ఊటుకూరి రామారావు, వెలగొండ, బొడ్డు రాంబాబు, ముదిగొండ మండల ప్రజావాణి రిపోర్టర్ ఊటుకూరి లక్ష్మణ్ , బంధువులు మిత్రులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసిన తవణంపల్లి ఎస్సై రమేష్ బాబు.



**తవణంపల్లి జూన్ 14 ప్రజావాణి:** తవణంపల్లి మండల కేంద్రంలోని తిరుపతి బెంగళూరు ప్రధాన రహదారి నందు ద్విచక్ర వాహనాలను తవణంపల్లి ఎస్సై రమేష్ బాబు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా తనికి సమయంలో ద్విచక్ర వాహనదారులతో అయన మాట్లాడుతూ వాహనదారులు లైసెన్స్, తప్పక కలిగి ఉండాలని వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తమ వెంట ఉంచుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు.మద్యం సేవించి వాహనాలు నడప రాదని నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమానా పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యం తో ప్రాణాలకు --- సాహిత్యం తో సమాజానికి వెలుగు

- **మానవతా స్ఫూర్తి -- డా. కందేపి ప్రసాదరావు**
- **సృజన్ వెనుక స్ఫూర్తిదయాక దంపతులు**

**సిరిసిల్ల /స్పెషల్ స్టోరీ /ప్రజావాణి**

సిరిసిల్ల నేలపై తెల్లవారితే, ఒక ఆసుపత్రి ముందు ఆశల వరుస కనిపిస్తుంది. ఆ వరుసలో నిలిచిన ప్రతి తల్లి కళ్లలో ఒకే నమ్మకం... "డాక్టర్ ప్రసాదరావు గారి చెయ్యి పడితే మా బిడ్డ బాగుపడుతుంది" అనే విశ్వాసం.పౌరాహిత్య సంప్రదాయాల కుటుంబంలో జన్మించిన చిన్న ప్రసాద్, పుస్తకాలతో పెరిగి, పరుల బాధను తన బాధగా భావించే వైద్యుడిగా ఎదిగాడు. గ్రామీణ పాఠశాల నుంచి గుంటూరు మెడికల్ కళాశాల వరకు సాగిన ప్రయాణం కేవలం చదువుకోసం కాదు... వేలాది చిన్నారుల ప్రాణాలకు వెలుగు నింపే సంకల్పం కోసం. ప్రభుత్వ వైద్యుడిగా సిరిసిల్లకు వచ్చిన రోజు నుంచి, పిల్లల ప్రాణాలను కాపాడటమే తన జీవిత ధ్యేయంగా మార్చుకున్నాడు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా, అలసట తెలియని చిరునవ్వుతో రోగులను ఆదరించాడు. అందుకే ప్రజలు ఆయనను డాక్టర్‌గా కాక, "ప్రజల దేవుడు"గా భావించారు.సృజన్ చిల్డ్రన్స్ హాస్పిటల్ స్థాపించి, అత్యాధునిక వైద్య సేవలను జిల్లా ప్రజలకు అందించాడు. హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎన్ ఐ సి యు,వెంటిలేటర్లు, వార్మర్లు ఏర్పాటు చేసి ఎన్నో చిన్నారుల జీవితాల్లో కొత్త ఉదయాన్ని తీసుకొచ్చాడు.
వైద్య సేవలతో పాటు తెలుగు భాషపై ప్రేమను చాటాడు. ప్రిస్క్రిప్షన్ ప్యాడ్లపై తెలుగు పాటలు ముద్రించి, ఆసుపత్రిలో చిన్నారుల గ్రంథాలయం ఏర్పాటు చేసి, సాహిత్యానికి, కళలకు అండగా నిలిచాడు. ఆరోగ్య అవగాహనను కథలుగా, కవితలుగా, చిత్రాలుగా ప్రజల మధ్యకు తీసుకెళ్లాడు.కరోనా వంటి క్లిష్ట సమయంలో కూడా సమాజం కోసం తన వంతు బాధ్యతను నిర్వర్తించాడు. సేవే పరమో ధర్మః అనే భావనను జీవితమంతా ఆచరించాడు.డా. కందేపి ప్రసాదరావు పేరు కేవలం ఒక వైద్యుడి పేరు కాదు... అది నమ్మకానికి చిరునామా, మానవత్వానికి ప్రతీక, సిరిసిల్ల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఒక మహోన్నత వ్యక్తిత్వం.

**డా "ప్రసాద్ రావు ఒక నమ్మకం...నమ్మకానికి శక్తి కందేపి రాణి ప్రసాద్**

చిన్నారుల ప్రాణాలను కాపాడే వైద్య సేవలను తన జీవిత ధ్యేయంగా మార్చుకున్న డా. ప్రసాదరావు, తన జీవిత భాగస్వామిని కూడా సేవా మార్గంలో నడిపించారు. చదువుపై ఆసక్తిని ప్రోత్సహించి డాక్టరేట్ సాధించేలా చేయడమే కాకుండా, ఆసుపత్రి నిర్వహణ బాధ్యతలను ఆమెకు అప్పగించి మహిళా సాధికారతకు ఆదర్శంగా నిలిచారు.డా. రాణీప్రసాద్ కేవలం ఆసుపత్రి నిర్వాహకురాలు మాత్రమే కాదు, రచయిత్రి, సామాజిక చైతన్యవేత్త, సాహితీ సేవకురాలు కూడా. పిల్లల ఆరోగ్యం, కుటుంబ విలువలు,



సామాజిక సమస్యలపై కథలు, వ్యాసాలు, కవితలు రాస్తూ ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు. ఆమె రచనలను పుస్తకాలుగా ప్రచురించి సమాజానికి అందుబాటులోకి తీసుకువచ్చారు.సృజన్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌ను కేవలం వైద్య కేంద్రంగా కాకుండా, జ్ఞానానికి, సాహిత్యానికి, సంస్కృతికి నిలయంగా తీర్చిదిద్దడంలో డా. రాణీప్రసాద్ పాత్ర విశేషం. చిన్నారుల గ్రంథాలయం, ఆరోగ్య అవగాహన ప్రదర్శనలు, పొడుపు కథల చార్టులు, మిల్క్ మ్యూజియం వంటి వినూత్న కార్యక్రమాలు ఆమె ఆలోచనలకు ప్రతిరూపాలు.ఒకరు వైద్యంతో శరీరాలను కాపాడితే, మరొకరు సాహిత్యంతో, చైతన్యంతో మనసులను వెలిగిస్తున్నారు. ఒకరు ప్రాణాలను రక్షిస్తే, మరొకరు జ్ఞానాన్ని పంచుతున్నారు.అందుకే డా. కందేపి ప్రసాదరావు -- డా. కందేపి రాణీప్రసాద్ దంపతులు సిరిసిల్ల ప్రజలకు కేవలం వైద్య దంపతులు కాదు, సేవ, సాహిత్యం, సంస్కారం, మానవత్వం కలగలిసిన ఒక స్ఫూర్తిదాయక జంట.వారి జీవితం చెబుతున్న సందేశం ఒక్కటే --
"సేవకు హద్దులు లేవు... మానవత్వమే గొప్ప వైద్యం."





# విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ - సోమవారం నుంచి శనివారం వరకు ఇదే మెనూ



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకానికి ఈ నెల 15న (రేపు) రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. తొలి విడత మొత్తం 1,302 విద్యా సంస్థల్లో ప్రారంభించనున్నారు. అందులో 1,269 స్కూల్స్, 33 కాలేజీలు ఉన్నాయి. వాటిల్లోని మొత్తం 1,44,610 మంది స్టూడెంట్స్?కు వారంలో ఆదివారం మినహా మిగిలిన 6 రోజులు ఉదయం పూట అల్పాహారం అందిస్తారు.రాష్ట్ర ప్రభుత్వం వాటా 70 శాతం : బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని సెంట్రలైజ్డ్ కిచెన్ల ద్వారా విడతల వారీగా నూతన విద్యా సంవత్సరంలోనే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అమలు చేస్తారు. మొత్తం 33 జిల్లాల్లో 39 చోట్ల కేంద్రీకృత కిచెన్ల నిర్మాణానికి రూ.299.90 కోట్లు ఖర్చు అవుతుందని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేసింది. అందులో ఇప్పటికే ఉన్న ఏడు కిచెన్లను ఉన్నతీకరిస్తారు. మిగిలినవి నూతనంగా నిర్మాణం చేపట్టనున్నారు. ఒక్కో కిచెన్‌కు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 70 శాతం భరిస్తుంది. మిగిలిన 30 శాతం మొత్తాన్ని ఆయా స్వచ్ఛంద సంస్థలు ఖర్చు భరించనున్నాయి. కిచెన్ల నిర్మాణ బాధ్యతలను తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ, మౌలిక అభివృద్ధి సంస్థ పర్యవేక్షిస్తుంది. ఇప్పటికే టెండర్లు కూడా ఖరారయ్యాయి. ప్రధానోపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన మెనూ ఇదే :సోమవారం : దోసె (2) - సాంబారు/ చట్నీమంగళవారం : మిల్లెట్ ఇడ్లీ (2) ం సాంబారుబుధవారం : పూరీ (2) - మిక్స్‌డ్ వెజిటబుల్ కుర్మాగురువారం : బోండా (2) ం సాంబారు/చట్నీశుక్రవారం : ఇడ్లీ (2 )ం సాంబారు/చట్నీశనివారం : ఉప్మా ం సాంబారు/చట్నీ (ప్రీ ప్రైమరీ నుంచి 5వ తరగతి విద్యార్థులకు 150 గ్రాముల చొప్పున, 6 నుంచి 12 తరగతుల వారికి రెండు వందల గ్రాముల చొప్పున ఉప్మా అందిస్తారు.)22 లక్షలు : బ్రేక్‌ఫాస్ట్ పథకంతో తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం ప్రీ ప్రైమరీ (పూర్వ పాథమిక) నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 22 లక్షల విద్యార్థులు లబ్ధి పొందనున్నారు.రూ.720 కోట్లు : పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ కోసం రూ.720 కోట్లు ఖర్చు చేయనున్నారు. వీటిలో పాలకు రూ.180 కోట్లు, అల్పాహారానికి రూ.540 కోట్లు.రూ.56 కోట్లు : ఇంటర్మీడియివిద్యార్థులు లబ్ధి పొందనున్నారు.రూ.720 ౕట్? విద్యార్థులకు ప్రత్యేకంగా రూ.56 కోట్లు కేటాయించారు.రాగి/పాలు జావ : 3 రోజులు పాలు, మరో 3 రోజులు రాగి జావ ఇస్తారు. ప్రీ ప్రైమరీ నుంచి 5వ తరగతి వరకు 75 మి.లీ., మిగిలిన తరగతుల వారికి 100 మి.లీ. చొప్పున పాలు అందజేయనున్నారు.8 జిల్లాల్లో ప్రారంభం : బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని హరే కృష్ణ మూవెంట్ ఛారిటబుల్ ట్రస్ట్, మన్నా ట్రస్ట్‌లు చేయనున్నాయి.మన్నా ట్రస్ట్ : మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లాల్లోని 107 స్కూల్స్?లో చదివే 26,294 మంది స్టూడెంట్స్‌కు ఈ పథకం అందుతుంది. ఈ 2 జిల్లాల్లో 12 కాలేజీల్లో 4,132 మందికి కూడా లభిస్తుంది.హరే కృష్ణ మూమెంట్ : నారాయణపేట, వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లోని 1,162 స్కూల్స్?లో 1,03,891 మంది స్టూడెంట్స్? ప్రయోజనం పొందుతారు. నారాయణపేట, వికారాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని 10,293 మందికి కూడా బ్రేక్‌ఫాస్ట్ అందుతుంది.జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం : ప్రస్తుతం తెలంగాణలో పాఠశాలలకే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ఇక నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీలకూ విస్తరించనున్నారు. ఇంటర్? విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుంది. దీన్ని కూడా సోమవారం నుంచే 33 కాలేజీల్లో మొదలుపెడతారు. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 430 ప్రభుత్వ కాలేజీలు ఉన్నాయి. వాటిల్లో సుమారు 1.70 లక్షల మంది విద్యను అభ్యసిస్తున్నారు.

# రాహుల్ గాంధీ పుట్టినరోజున గాంధీభవన్‌లో భారీ జాబ్‌మేళా



**హైదరాబాద్, జూన్ 14 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 19వ తేదీన గాంధీభవన్‌లో భారీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ జాబ్‌మేళాలో 100 కంపెనీలు గాంధీ భవన్‌కు వస్తున్నాయని వివరించారు. నిరుద్యోగ యువత అందరూ ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. (ఆదివారం) గాంధీభవన్‌లో మీడియాతో ఎంపీ అనిల్ మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లక్షమందికి వివిధ రంగాల్లో ఉద్యోగావకాశాలు కల్పించింద ని ప్రస్తావించారు. విద్యార్థుల జీవితంతో ఆడుకుంటున్న కేంద్రంపై రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని తెలిపారు.కేంద్రప్రభుత్వ ం పేపర్ లీకేజ్ చేసి విద్యార్థుల జీవితాలతో అడ్డుకుంటుందని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ ఏడాదికి దేశవ్యాప్తంగా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని అన్నారని.. కానీ ఉన్న ఉద్యోగాలను కూడా తీసేస్తున్నారని ఆగ్రహించారు. మోదీ 12ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఆయన దేశానికి ఏమి చేశారని సంబరాలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇందిరా గాంధీ, నెహ్రూ, రాజీవ్ గాంధీ పీవీ నర్సింహరావు చేసిన అభివృద్ధికి పేరు మార్చి మోదీ బజన చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి కేటీఆర్ కుటుంబంలో అందరూ వెన్నుపోటు దారులేనని ఆక్షేపించారు. ఎవరు ఎవరికి వెన్నుపోటు పొడుస్తున్నారో ప్రజలకు తెలుసునని ఎంపీ అనిల్ యాదవ్ ఎద్దేవా చేశారు.

# ఏఐసీసీ షోకాజ్ నోటీసులు



**కామారెడ్డి, జూన్ 14 :** ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ.. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షబ్బీర్ అలీకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన విష యం తెలిసిందే. ఈ నోటీసులపై షబ్బీర్ అలీ వివరణ ఇచ్చారు. ఈ ఆడియోలో వినిపిస్తున్న వాయిస్ తనది కాదని, తన ప్రతిష్ఠను దెబ్బ తీసేందుకు కొందరు కుట్ర చేస్తున్నారని స్పష్టం చేశారు. క్రమశిక్షణ కమిటీ వివరణ కోరే ముందే ఈ ఆడియోపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తో తనకు నాలుగు దశాబ్దాలుగా సాన్నిహిత్యం ఉందని, ఆయనను సోదరుడిలా భావిస్తానని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. ఆయనపై తాను ఎప్పుడూ తప్పుగా మాట్లాడలేదని, ఇద్దరి మధ్య దూరం పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పార్టీకి నష్టం కలిగించే పనులు తాను చేయనని, కాంగ్రెస్ పట్ల పూర్తి నిబద్ధతతో ఉన్నానని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కాగా, టీపీసీసీ నాయకత్వం, మహిళలపై షబ్బీర్ అలీ వ్యాఖ్యలు చేసినట్లుగా భావిస్తున్న ఓ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ విషయంపై ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా స్పందించింది. ఈ ఆడియోలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు మహిళా నాయకత్వంపై అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయని ఆరోపణలు రావడంతో పార్టీలో తీవ్ర చర్చ జరుగుతోంది.

# రాజకీయ నేతలు యముడి సింహాసనాన్ని కూడా ఆక్రమిస్తారు



**హైదరాబాద్ :** గత కొన్ని రోజులుగా దేశంలో పెను సం చలనంగా మారిన నీట్, సీబీఎస్ఈ సహా పలు పరీక్షల పేపర్ లీక్ ఘటనలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ.. కొత్తగా పుట్టుకొచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇటీవలె ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలు.. దేశవ్యాప్తంగా సరికొత్త చర్చకు దారి తీశాయి. ఈ క్రమంలోనే ఢిల్లీ తర్వాత ఇతర రాష్ట్రాలకు కూడా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు విస్తరించాయి. పేపర్ లీక్ ఘటనలకు బాధ్యత వహిస్తూ.. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ.. పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన ధర్నాలో మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ .. ప్రముఖ పర్యావరణ వేత్త, సామాజిక వేత్త సోనమ్ వాంగ్చుక్ సహా చాలా మంది పాల్గొన్నారు.ఈ క్రమంలోనే రాజకీయాలపై, రాజకీయ నేతలపై ప్రొఫెసర్ నాగేశ్వర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశంలో నీట్, సీబీఎస్ఈ సహా పలు ఎగ్జామ్ పేపర్ లీక్స్ జరుగుతుంటే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఎక్కడున్నారో తెలియడం లేదని ఆరోపించారు. లాల్ బహదూర్ శాస్త్రి నిజాయితీ నుంచి ప్రస్తుత కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యతారాహిత్యం కారణంగా.. దేశ రాజకీయాలు పూర్తిగా దిగజారిపోయాయని విమర్శించారు. గతంలో ఎక్కడో రైలు ప్రమాదం జరిగితే అప్పటి మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి బాధ్యత వహించి రాజీనామా చేశారని గుర్తు చేశారు. అలాంటి మహానేతల నుంచి ధర్మేంద్ర ప్రధాన్ వరకు రాజకీయాలు దారుణంగా పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉల్లి ధరలు పెరిగాయని అడిగితే తాను ఉల్లిగడ్డలు తిననని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారని గుర్తుచేశారు.ఈ క్రమంలోనే మన దేశంలో గతంతో పోలిస్తే.. రాజకీయ నాయకులు ఎలా మారిపోయారు అనేదానిపై ప్రొఫెసర్ నాగేశ్వర్ చెప్పిన పిట్టకథ.. అక్కడ ఉన్న వారందరినీ చప్పట్లు కొట్టించింది. 40 ఏళ్ల క్రితం ఒక రాజకీయ నాయకుడు చనిపోయి నరకానికి వెళ్తే.. ఆయనకు యమధర్మరాజు పూలమాలవేసి స్వాగతం పలికి.. ఇంద్రుడి వద్దకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఆ నేతను ఇంద్రుడికి.. యముడు పరిచయం చేస్తూ భారత్‌కు చెందిన గొప్ప నేత అని చెప్పి అప్పగించారని.. ఆ తర్వాత 20 ఏళ్ల క్రితం మరో నేత చనిపోయి నరకానికి వెళ్తే.. యముడు నరకం బయటి వచ్చి అటువెళ్తే స్వర్గం వస్తుందని.. అక్కడికి వెళ్లి ఇంద్రుడికి చెప్పండి అన్నారని చెప్పారు.ఇక ఇటీవలి కాలంలో ఇంకో రాజకీయ నేత చనిపోతే.. యముడు సింహాసనం మీది నుంచి కూడా లేవకుండా.. అలా నేరుగా వెళ్తే స్వర్గం వస్తుందని చెబుతారని వివరించారు. అది చూసి యముడి పక్కనే ఉండే చిత్రగుప్తుడు ఆశ్చర్యపోయిన.. గతంలో ఒక వ్యక్తి వస్తే.. స్వయంగా ఇంద్రుడి వద్దకు తీసుకెళ్లారని.. ఆ తర్వాత బయటికి వచ్చి అడ్రస్ చెప్పారని.. కానీ ఇప్పుడు కనీసం సింహాసనం మీది నుంచి కూడా లేవలేదని యముడిని చిత్రగుప్తుడు అడిగారని ప్రొఫెసర్ నాగేశ్వర్ తెలిపారు. అయితే అందుకు సమాధానమిచ్చిన యముడు.. తాను సింహాసనం మీది నుంచి లేస్తే ఆ రాజకీయ నాయకుడు వచ్చి తన సీటుపై కూర్చుంటారని నవ్వుతూ చెప్పారని ప్రొఫెసర్ నాగేశ్వర్ పిట్టకథ చెప్పగానే అక్కడ ఉన్న యువత మొత్తం గట్టిగా చప్పట్లు కొట్టారు.మరోవైపు.. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్నాయని సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తుంటే.. ఒక సంవత్సరం పాటు బంగారం కొనవద్దని దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారని ప్రొఫెసర్ నాగేశ్వర్ గుర్తు చేశారు. పేపర్ లీకేజీకి బాధ్యతగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేస్తే సోనమ్ వాంగ్‌చుక్.. కేంద్ర విద్యాశాఖ మంత్రి అవరని సెటైర్లు గుప్పించారు. ఇలా మంత్రి రాజీనామా చేస్తే ప్రజలకు జవాబుదారీతనం, పాలనలో పారదర్శకత వస్తుందని పేర్కొన్నారు.

# తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష



**యాదాద్రి భువనగిరి :** తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి () అన్నారు. ప్రత్యేక ఓటరు జాబితాపై భువనగిరి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది.ఈ సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. తెలంగాణ సాధకుడిగా, పదేళ్ల పాటు సీఎంగా రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసిన కేసీఆర్ గొప్పదనం ప్రజలందరికీ అర్థమయిందని అన్నారు.ఓటర్ జాబితా సవరణ అనేది ఓట్ల వడబోత కార్యక్రమమని,బీఆర్ఎస్ బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది. రైతులు అడుగడుగునా మోసపోయారు.ఇప్పటికీ యాదాద్రి జిల్లా లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాలేదు.తడిసి మొలకలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.హ్యాం రోడ్ల పేరుతో దోపిడీకి స్కెచ్ ముఖ్యమంత్రి, మంత్రులు ప్రజల సొమ్మును దోచుకొని దాచుకుంటున్నారని ఆరోపించారు. హ్యాం రోడ్ల పేరుతో పెద్ద దోపిడీకి స్కెచ్ వేశారని,10 రూపాయల ఖర్చుతో చేసే పనిని 50 రూపాయలతో చేస్తూ వందల కోట్లు కమిషన్లు దోచుకు తింటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హ్యాం రోడ్ల పేరుతో జరుగుతున్న దోపిడిపై విచారణ చేపిస్తామని వెల్లడించారు.హ్యాం రోడ్ల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కూడా టోల్ బూత్ లు పెట్టె ప్రమాదం ఉందని పేర్కొన్నారు.నల్గొండ జిల్లాలో ఒక్క రూపాయి కూడా అభివృద్ధి జరగడం లేదు.జిల్లా మంత్రులు పదవులను అనుభవిస్తున్నారే తప్ప అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, చింతల వెంకటేశ్వర రెడ్డి,జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాగల ఏడు రోజుల్లో తెలంగాణలో వర్షాలు.



**హైదరాబాద్:** రాగల ఏడు రోజుల్లో తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయిన హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు, మధ్య తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అలాగే రాబోయే రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని తెలిపింది. ఆ తర్వాత మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు క్రమంగా రెండు నుంచి మూడు డిగ్రీల వరకు తగ్గుతాయని పేర్కొంది.మధ్యాహ్నం నుంచి రేపు ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది.

# ఉచిత వైద్య శిబిరానికి అనుహస్పందన



**తాండూర్ :** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని అచ్చులాపూర్ భారతి తీర్థ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఉచిత న్యూరాలజీ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. గ్రామానికి చెందిన ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ అభినయకుమార్ గట్టు నేతృత్వంలో వైద్యులు ముద్దు రాఘవ కృష్ణ , సృష్టి వైద్య శిబిరంలో పాల్గొని వివిధ రకాల కార్పొరేట్ స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. తాండూర్, బెల్లంపల్లి ప్రాంతాలకు చెందిన పలువురు వివిధ సమస్యలతో శిఖరానికి వచ్చి పరీక్షలను చేసుకున్నారు. సుమారు 250 మందిని పరీక్షించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. అవసరం ఉన్న వారికి మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రులకు రెఫర్ చేశారు. హైదరాబాద్, అహ్మదాబాద్ పట్టణాలలో వైద్య వృత్తి నిర్వహిస్తూ పేరు ప్రఖ్యాతులు ఘటించిన ఈ ముగ్గురు వైద్యులు కూడా అచ్చులాపూర్ వాస్తవ్యులే కావడం గమనార్హం.చ్చులాపూర్ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు గట్టు విశ్వనాధ్ శర్మ దంపతుల సహకారంతో నిర్వహించిన శిబిరాన్ని స్థానిక మహావేద పాఠశాల ప్రధాన అధ్యాపకుడు దుద్దిల్ల మనోహర్ శర్మ జ్యోతిప్రజ్వాలనచేసి ప్రారంభించగా బ్రాహ్మణ సంఘ ప్రతినిధులతో పాటు స్థానిక సర్పంచ్ మారిశెట్టి స్రవంతి, ఉప సర్పంచ్ గట్టు సంతోష్ కుమార్ వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువకులు, స్థానిక బ్రాహ్మణ , తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మరో కొత్త ఫ్లైఓవర్ ఎయిర్‌పోర్ట్‌కు ఇక రయ్‌రయ్‌మని దూసుకుపోవడమే!



**హైదరాబాద్:** రాష్ట్రంలోని కీలక కారిడార్ల అభివృద్ధిలో భాగంగా హెచ్ఎండీఏ (హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ) మరో ఫ్లైఓవర్?కు ప్రణాళికలను సిద్ధం చేసింది. ప్రధాన నగరం నుంచి రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు సాఫీగా ప్రయాణం సాగేవిధంగా బంజారాహిల్స్ రోడ్డు నంబర్-1 జీవీకే వన్ మాల్ నుంచి మాసబ్‌ట్యాక్ మీదుగా పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేకు అనుసంధానించేలా సుమారుగా 4 కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్ రానుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే క్షేత్రస్థాయి సర్వే కూడా ప్రారంభించింది. రానున్న రెండేళ్లలో అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు.తీరనున్న ట్రాఫిక్ కష్టాలు : ప్రస్తుతం నగరం నుంచి ఎయిర్?పోర్ట్?కు వేగంగా చేరుకునేలా పీవీఎన్ఆర్ ఫ్లైఓవర్ ఉంది. అయితే ప్రధాన నగరం నుంచి పీవీఎన్ఆర్ ఫ్లైఓవర్ వరకు చేరుకునేందుకు రద్దీ వేళల్లో ప్రయాణికులకు చుక్కలు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా బంజారాహిల్స్ రోడ్డు నంబరు-1 నుంచి జీవీకే, తాజ్‌కృష్ణ, కేర్ హాస్పిటల్, మాసబ్‌ట్యాంకు దాటి ముందుకు చేరుకోవాలంటే కొన్నిసార్లు గంటల సమయం పడుతోంది. ఈ నేపథ్యంలో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చినట్లయితే వాహనదారులకు ట్రాఫిక్ తిప్పలు తప్పుతాయి. బంజారాహిల్స్‌లోని జీవీకే మాల్ వద్ద ఫ్లైఓవర్ మొదలై మాసబ్ ట్యాంకు సర్కిల్ మీదుగా ప్రస్తుతం ఉన్న పైవంతెన పక్క నుంచి వెళుతూ సరిగ్గా పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే దగ్గర కిందకు దిగుతుంది. దీంతో బేగంపేట నుంచి వచ్చే వాళ్లు పంజాగుట్ట ఫ్లైఓవర్ ద్వారా జీవీకే ఫ్లైఓవర్ ఎక్కి నేరుగా ఆరాంఘర్ జంక్షన్ నుంచి మెయిడ్ రోడ్‌కు చేరుకోవచ్చు. ఎక్కడా ఆగాల్సిన అవస ౕరం ఉండదు. దీనివల్ల వాహనదారులకు ఎంతో సమయం కలిసి వస్తుంది.ఈ ఫ్లైఓవర్‌లో భాగం గా బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-12 ప్రాంతంలో ఒక డౌన్ ర్యాంపును నిర్మాణం చేపట్టనున్నారు. విమానాశ్రయం నుంచి రోడ్డు నంబరు 10, 12కు వెళ్లే ప్రయాణికులు ఇక్కడ దిగేందు కు ఉపయోగపడుతుంది.ఇక ఖైరతాబాద్, సోమాజిగూడ ప్రాంతాల నుంచి చింతల్‌బస్తీ మీదుగా రోడ్డునంబర్-12 వైపు వాహనాలు సాఫీగా వెళ్లేలా చింతల్‌బస్తీ జంక్షన్ వద్ద ప్రధాన పైవంతెన కింద నుంచి మరో చిన్న పైవంతెన నిర్మించాలనేది ప్రభుత్వ యోచన.

## కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టిన శుభ్‌మన్ గిల్.



భారత్, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య ధర్మశాల వేదికగా జరిగిన ఉత్కంఠభరితమైన మొదటి వన్డే మ్యాచ్‌లో టీమిండియా జయకేతనం ఎగురవేసింది. వర్షం కారణంగా ఇరు జట్లకు చెరో 25 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్తాన్ జట్టును 194 పరుగులకే ఆల్‌అవుట్ చేయగా.. అనంతరం 195 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి, ఇంకా 13 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని విజయవంతంగా చేధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భారత్ 1-0 తో శుభారంభం చేసింది. భారీ లక్ష్య ఛేదనలో టీమిండియాకు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ మంచి ఆరంభాన్ని ఇచ్చారు. మొదటి ఓవర్లోనే రోహిత్ శర్మ చేతికి బంతి తగిలి గాయపడినా క్రీజులో నిలదొక్కుకునే ప్రయత్నం చేశాడు. అయితే దురదృష్టవశాత్తూ 6వ ఓవర్లో రోహిత్ శర్మ (16 బంతుల్లో 16 రన్స్) రనౌట్ అయ్యాడు. మొదటి వికెట్‌కు వీరిద్దరు 46 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. హిట్ మాన్ అవుట్ అయినా.. ఆ తర్వాత వచ్చిన వన్ డౌన్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అఫ్గాన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 22 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్సర్‌తో 34 పరుగులు చేసి ఈశాన్ కిషన్ అవుట్ అవ్వగా.. ఆ తర్వాత వచ్చిన శ్రేయస్ అయ్యర్ (12) కూడా త్వరగానే పెవిలియన్ చేరాడు.ఒకవైపు వికెట్లు పడుతున్నా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాత్రం అఫ్గాన్ బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. కేవలం 35 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న గిల్.. అఫ్గాన్ కెప్టెనులుగో వికెట్‌కు అజేయ భాగస్వామ్యాన్ని న్జైతీయ రోహిత్ రికార్డు రాతల్లోకెక్కాడు. ప్రస్తుతం రోహిత్ వయస్సు 39 సంవత్సరాల 44 రోజులు. దీనితో అతను గత 37 ఏళ్లుగా భద్రంగా ఉన్న మోహిందర్ అమర్‌నాథ్ (39 ఏళ్ల 36 రోజులు) రికార్డును బద్దలు కొట్టాడు. గాయం కారణంగా ఐపీఎల్‌లో కొన్ని మ్యాచ్‌లకు దూరమైన రోహిత్.. ఈ మ్యాచ్ ద్వారా తన ఫిట్‌నెస్‌ను కూడా నిరూపించుకున్నాడు.అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన అఫ్గానిస్తాన్ జట్టుకు ప్రారంభంలోనే గట్టి షాక్‌లు తగిలాయి. కేవలం 27 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన దశలో ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ ఒంటరి పోరాటం చేశాడు. కేవలం 48 బంతుల్లోనే వన్డేల్లో అఫ్గాన్ తరఫున అత్యంత వేగవంతమైన సెంచరీ నమోదు చేసిన గుర్బాజ్ (102 పరుగులు, 8 ఫోర్లు, 8 సిక్సర్లు) ఇన్నింగ్స్ సహాయంతో అఫ్గానిస్తాన్ 24.5 ఓవర్లలో 194 పరుగులకు ఆల్‌అవుట్ అయింది. భారత బౌలింగ్‌లో డెబ్యూ ఆటగాళ్లు హర్ష్ దూబే (3/47), గుర్నూర్ బ్రార్ (3/27) చెరో 3 వికెట్లు తీసి అఫ్గాన్‌ను భారీ స్కోరు చేయకుండా కట్టడి చేశారు. నితీష్ రెడ్డి, అర్ష్‌దీప్ సింగ్‌లు చెరో 2 వికెట్లతో అద్భుతంగా రాణించారు. ఈ సమిష్టి ప్రదర్శనతో భారత్ ఘన విజయం సాధించి సిరీస్‌లో ముందంజ వేసింది.




## రోహిత్ శర్మ, గిల్.. తప్పు ఎవరిది? బాగా ఆడుతున్నాడు అనే టైమ్‌లో.

టీమిండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే వరల్డ్ కప్ 2027 టోర్నీ కచ్చితంగా ఆడాలని క్రికెట్ అభిమానులంతా కోరుకుంటున్నారు. వాళ్లకు కూడా ఆ టోర్నీ ఆడాలనే ఉంది. అందుకోసమే టీ20, టెస్టు ఫార్మాట్‌లకు కూడా రిటైర్మెంట్ ఇచ్చేశారు. కానీ ప్రస్తుత పరిస్థితితో వన్డే వరల్డ్ కప్ ఆడాలనే ఆశలపై నీళ్లు పడేలానే కనిపిస్తున్నాయి. తాజాగా ఆఫ్ఘనిస్థాన్‌తో ప్రారంభమైన మూడు వన్డేల సిరీస్‌లో రోహిత్ బరిలోకి దిగడంపై క్రికెట్ అభిమానులు మస్తు హ్యాపీ అయ్యారు. తనకు బాగా అచ్చొచ్చిన వన్డే ఫార్మాట్‌లో రోహిత్ దుమ్మురేపుతాడని సంబరపడ్డారు.కానీ, వారి సంతోషాన్ని ఆవిరి చేస్తూ రోహిత్ శర్మ రనౌట్ అయ్యాడు. 16 బంతులు ఎదుర్కొని 16 పరుగులు మాత్రమే చేసి దురదృష్టవశాత్తు రన్ అవుట్ అయ్యాడు. గిల్ వల్లే అవుట్ అయ్యాడని కొందరు, ఫీల్డర్ అడ్డొచ్చి గిల్ రాలేకపోయాడని మరికొందరు, రోహితే లేని పరుగు కోసం వచ్చి అవుట్ అయ్యాడని ఇంకొందరు చెబుతున్నప్పటికీ.. రోహిత్ శర్మ తక్కువ స్కోర్‌కే అవుట్ కావడం మాత్రం ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారు. నిజానికి గిల్‌కు ఆఫ్ఘాన్ ప్లేయర్ అడ్డు రాకుండా ఉంటే.. రన్ కోసం గిల్ వెళ్లేవాడని చాలా మంది క్రికెట్ అభిమానులు అంటున్నారు. సో.. ఇక్కడ రోహిత్, గిల్.. ఇద్దరిది కూడా తప్పు కాదు.కాగా రోహిత్ 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో మంచి ఊపుమీద ఉన్నప్పుడు ఇలా రన్ అవుట్ అవ్వడం మాత్రం అందరినీ చాలా నిరాశకు గురి చేసింది. అయితే రోహిత్ శర్మ బ్యాడ్ లక్‌గా అవుట్ అయినప్పటికీ అక్కడుంది గంభీర్ అని కొంతమంది అభిమానులు అంటున్నారు. టీమ్‌కు కాస్త భారం అని అనిపించినా.. ఎంత పెద్ద ప్లేయర్‌నైనా ఇంటికి పంపే మొండిఘటం గంభీర్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. పైగా రోహిత్ శర్మకు ఫిట్నెస్ సమస్యలు కూడా ఉన్నాయి. దీనికి తోడు ఇలా రన్స్ చేయకుండా ఉంటే.. వరల్డ్ కప్ కోసం రోహిత్‌ను కన్సిడర్ చేసే పరిస్థితి ఉండకపోవచ్చని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పైగా టీమ్‌లో ప్లేస్ కోసం యంగ్ ప్లేయర్ల మధ్య తీవ్రమైన పోటీ ఉంది. వాళ్లు ఇరగదీస్తుంటే.. ఎంతకాలం అని సీనియర్లను పట్టుకొని వేలాడతారంటూ విమర్శలు కూడా మొదలయ్యే ప్రమాదం లేకపోలేదు. అసలే టీమ్‌లో స్టార్ కల్చర్‌ను లేకుండా చేయాలనే సంకల్పంతో ఉన్న గంభీర్.. చిన్న పాయింట్ దొరికినా చాలు.. తాను అనుకున్నది చేసేస్తాడు. మరి మిగిలిని రెండు వన్డేల్లోనైనా రోహిత్ శర్మ తన స్థాయికి తగ్గ ఇన్నింగ్స్ ఆడతాడని ఆశిద్దాం.

## సెంచరీతో భారత్‌కు చుక్కలు చూపించిన రహ్మానుల్లా గుర్బాజ్



భారత్, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య ధర్మశాల వేదికగా జరుగుతున్న మొదటి వన్డే మ్యాచ్‌లో ఒక నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. టాస్ గెలిచి మొదట ఫీల్డింగ్ ఎంచుకున్న భారత జట్టుకు ప్రారంభంలోనే మ్యాచ్‌పై పట్టు సాధించే సువర్ణావకాశం లభించింది. కానీ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మలు తీసుకున్న ఒక తప్పుడు నిర్ణయం కారణంగా అఫ్గానిస్తాన్ ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ భారీ ఇన్నింగ్స్‌తో టీమిండియా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఒకవేళ ఆ సమయంలో భారత్ సమయస్ఫూర్తితో వ్యవహరించి ఉంటే గుర్బాజ్ కేవలం 11 పరుగులకే పెవిలియన్ చేరేవాడు.48 బంతుల్లోనే నయా హిస్టరీధర్మశాలలో కురిసిన భారీ వర్షం కారణంగా మ్యాచ్‌ను అంపైర్లు చెరో 25 ఓవర్లకు కుదించిన సంగతి తెలిసిందే. ఓవర్లు తక్కువగా ఉండటంతో గుర్బాజ్ మొదటి బంతి నుంచే జెట్ స్పీడ్‌తో బ్యాటింగ్ చేశాడు. ఈ క్రమంలో అతను కేవలం 48 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకని సరికొత్త రికార్డు సృష్టించాడు. వన్డే క్రికెట్ చరిత్రలో అఫ్గానిస్తాన్ తరఫున ఇదే అత్యంత వేగవంతమైన సెంచరీ కావడం విశేషం. అంతేకాకుండా అంతర్జాతీయ వన్డేల్లో భారత్‌పై 50 కంటే తక్కువ బంతుల్లో సెంచరీ చేసిన రెండో బ్యాటర్‌గా గుర్బాజ్ నిలిచాడు. గతంలో 2005లో పాకిస్తాన్ మాజీ ఆటగాడు షాహిద్ అఫ్రిది 45 బంతుల్లో భారత్‌పై ఈ ఘనత సాధించగా.. మళ్లీ 21 ఏళ్ల తర్వాత గుర్బాజ్ ఆ రికార్డుకు సమీపంలోకి వచ్చాడు.భారత జట్టు చేసిన ఆ బిగ్గెస్ట్ బ్లండర్ ఏంటి?అసలు మ్యాటర్ ఏంటంటే.. అఫ్గానిస్తాన్ ఇన్నింగ్స్ 3వ ఓవర్‌లో టీమిండియా ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ అద్భుతమైన బంతితో గుర్బాజ్‌ను పూర్తిగా బురిడీ కొట్టించాడు. ఆ బంతి నేరుగా వెళ్లి గుర్బాజ్ ఎడమ ప్యాడ్‌కు బలంగా తాకింది. భారత ఆటగాళ్లు ఎల్బీడబ్ల్యూ కోసం గట్టిగా అప్పీల్ చేసినప్పటికీ, అంపైర్ మాత్రం నాటౌట్ అని ప్రకటించాడు. ఆ సమయంలో బంతి మొదట బ్యాట్‌కు తగిలి ప్యాడ్‌కు తగిలిందేమోనని కెప్టెన్ గిల్, రోహిత్ శర్మ గందరగోళానికి గురై రివ్యూ తీసుకోకూడదని నిర్ణయించుకున్నారు. అప్పుడు గుర్బాజ్ స్కోర్ కేవలం 11 పరుగులు మాత్రమే.
మేనేజ్‌మెంట్ఆ తర్వాత కొద్దిసేపటికి టీవీ స్క్రీన్‌లపై ఆ బంతికి సంబంధించిన రీప్లే, బాల్ ట్రాకింగ్‌ను ప్రదర్శించారు. అందులో బంతి బ్యాట్‌కు ఎక్కడా తగల్లేదని, నేరుగా వెళ్లి మిడిల్ స్టంప్ పైభాగాన్ని బలంగా తాకుతున్నట్లు స్పష్టంగా కనిపించింది. ఒకవేళ భారత్ అక్కడ రివ్యూ తీసుకుని ఉంటే థర్డ్ అంపైర్ ఖచ్చితంగా అవుట్ ఇచ్చేవాడు. ఈ భారీ లైఫ్ లైన్‌ను రెండు చేతులా వాడుకున్న గుర్బాజ్.. మైదానంలో ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించాడు.

# బంగారం ధర ప్రతిరోజూ ఎందుకు మారుతుంది..



బంగారం ధరలు ప్రతిరోజూ మారుతూ ఉంటాయి. 10 గ్రాముల బంగారం ధర రూ. లక్షా 48 వేలకుపైగా ఉంది. బంగారం ధరను ఇంత ఎక్కువగా ఎవరు పెంచుతున్నారు? భారతదేశంలో బంగారం ధరను ఎవరు నిర్ణయిస్తారు? బంగారం ధరను నిర్ణయించే పద్ధతి ఏమిటి? దీని గురించిన పూర్తి సమాచారం తెలుసుకుందాం. బంగారం ధర కేవలం ఒక తయారీదారు, విక్రేత ద్వారా మాత్రమే నిర్ణయించరు. దాని వెనుక ఒక పెద్ద ప్రపంచవ్యాప్త నెట్‌వర్క్ ఉంది. బ్యాంకులు, కమిటీలు, శక్తివంతమైన సంస్థలు, అధునాతన సాంకేతికతలు కలిసి బంగారం ధరను నిర్ణయిస్తాయి. మరి ఈ బంగారం ధరను నిర్ణయించే పద్ధతి ఏమిటి? దానిని ఎవరు నియంత్రిస్తారు?బంగారం ధరను ప్రభావితం చేసే అంశాలు:కరెన్సీ: డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గితే, భారతదేశంలో గ్రాము బంగారం ధర మరింత పెరుగుతుంది.
అంతర్జాతీయ కారకాలు: వీటిలో అస్థిరమైన విధానాలు, మందగిస్తున్న ప్రపంచ ఆర్థిక వృద్ధి, ఇతర కరెన్సీలతో పోలిస్తే డాలర్ బలపడటం వంటివి ఉన్నాయి.ప్రపంచవ్యాప్త డిమాండ్: నేడు భారతదేశంలో గ్రాము బంగారం ధరను నిర్ణయించడంలో డిమాండ్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. డిమాండ్ బలంగా లేకపోతే ధరలు తగ్గుతాయి. మరోవైపు, డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు బంగారం ధరలు పెరుగుతాయి. వడ్డీ రేట్లు: చాలా మందికి ఈ విషయం తెలియదు. కానీ భారతదేశంలో బంగారం ధరలను ప్రభావితం చేసే ప్రధాన కారకాల్లో వడ్డీ రేట్లు ఒకటి. అమెరికా వంటి ప్రధాన దేశాల్లో వడ్డీ రేట్లు పెరిగినప్పుడు, బంగారం ధరలు తగ్గుతాయి. అవి తగ్గినప్పుడు బంగారం ధరలు పెరుగుతాయి.భారతదేశం బంగారాన్ని తవ్వదు. నిజానికి కర్ణాటకలోని కోలార్ వంటి ఒకప్పుడు బంగారు గనులుగా ఉన్న ప్రదేశాలు ఇప్పుడు మూసివేశారు. అందుకే భారతదేశం తన బంగారు అవసరాలన్నింటినీ తీర్చడానికి బంగారాన్ని దిగుమతి చేసుకుంటుంది. భారతదేశానికి బంగారాన్ని దిగుమతి చేసేవారు చాలా మంది ఉన్నారు. వీరిలో కొన్ని అగ్రశ్రేణి ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేట్ రంగ బ్యాంకులు, అనేక ప్రైవేట్ కంపెనీలు ఉన్నాయి. గత కొన్నేళ్లుగా ప్రైవేట్ కంపెనీల జాబితా కూడా పెరిగింది. టోకు బంగారం ధరలకు అనుగుణంగా భారతదేశంలో బంగారం ధరను నిర్ణయించడంలో అంతిమంగా పాత్ర పోషించే కొన్ని ప్రధాన బంగారం దిగుమతిదారుల గురించి తెలుసుకుందాం.భారతదేశంలో బంగారం ధరలను ఎలా నిర్ణయిస్తారనేది బులియన్ అసోసియేషన్ వారి పనిలో ఒక భాగం. అన్నింటికన్నా ముందు, బంగారం ధర అంటే ఏమిటో అర్థం చేసుకోవడం ముఖ్యం. సాధారణంగా బంగారం ధరలను మూడు ప్రధాన మార్గాల్లో నిర్ణయిస్తారు.స్పాట్ ధర: బంగారు కడ్డీలు లేదా నాణేలు కొన్నప్పుడు సాధారణంగా ఈ ధర ఆధారంగానే బంగారాన్ని కొంటాము. ఇది శుద్ధి చేయకముందు. ఒక నిర్దిష్ట బరువు బంగారానికి ఉండే సిద్ధాంతపరమైన ధర. ఇది మార్కెట్‌లోని సరఫరా, డిమాండ్, కరెన్సీ విలువను బట్టి ప్రతి క్షణం మారుతూ ఉంటుంది. మీరు బంగారం కొనే క్షణంలో మార్కెట్ ద్వారా నిర్ణయించే ధరనే స్పాట్ ధర అంటారు.వాదీహూ బంగారం ధర: ఈ ధరను భారీ స్థాయి బంగారం లావాదేవీల కోసం ఉపయోగిస్తారు. ఇది స్పాట్ ధరలాగా నిమిష నిమిషానికి మారదు. ఇది ఒక సగటు ధర. ఈ ధరను లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ లేదా కామెక్స్ వంటి సంస్థలు, లండన్ కాలమానం ప్రకారం రోజుకు రెండుసార్లు, ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు ఎలక్ట్రానిక్ వేలం ద్వారా నిర్ణయిస్తాయి.ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ ధర: పేరు సూచించినట్లుగా ఇది భవిష్యత్తు కొనుగోళ్లకు సంబంధించిన ఒక స్థిరమైన ధర. ఒక కొనుగోలుదారు, సరఫరాదారు భవిష్యత్తులో ఒక నిర్దిష్ట తేదీన, ఒక నిర్దిష్ట ధరకు, ఒక నిర్దిష్ట బరువు గల బంగారాన్ని డెలివరీ చేయడానికి అంగీకరిస్తారు. భవిష్యత్తు ధరను ఈరోజే ఖరారు చేసుకోవడానికి ఇది ఒక మార్గం. బంగారం ధర మూడు విధాలుగా నిర్ణయిస్తారు.

# ఇంటర్నెట్ వాడే వారికి షాకింగ్ న్యూస్ పెరగనున్న ధరలు




ఇంటర్నెట్ వినియోగంపై పన్ను విధించడం గురించిన చర్చలు మరోసారి తీవ్రమయ్యాయి. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి ఆదాయాన్ని పెంచుకోవడానికి అనేక దేశాల ప్రభుత్వాలు డిజిటల్ సేవలపై పన్ను విధించాలని యోచిస్తున్నాయి. ఇంటర్నెట్ లేదా డిజిటల్ సేవలపై అదనపు పన్నులు విధిస్తే, అది వినియోగదారులపై నేరుగా ప్రభావం చూపుతుంది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో వంటి వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌ల సబ్‌స్క్రిప్షన్‌లు మరింత ఖరీదైనవిగా మారవచ్చు. అంతేకాకుండా మొబైల్ డేటా, బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ ధరలపై కూడా ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అయితే, ప్రభుత్వాలు సాధారణ వినియోగదారులపై భారం పడకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాయని, తరచుగా పన్నులను పెద్ద టెక్ కంపెనీలపైనే కేంద్రీకరిస్తాయని నిపుణులు అంటున్నారు. అందువల్ల మొత్తం మీద ఇంటర్నెట్ మరింత ఖరీదైనదిగా మారుతుందా లేదా అనేది ప్రభుత్వ తుది విధానాలు, నిబంధనలపై ఆధారపడి ఉంటుంది.అయితే భారతదేశంలో మొబైల్ డేటా వినియోగంపై కొత్త పన్ను విధించే ప్రతిపాదనపై ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన టెలికాం రంగ సమీక్షా సమావేశంలో ఈ కీలక అంశం చర్చకు వచ్చింది. ఆర్థిక సంవత్సరం 2025లో దేశంలో దాదాపు 29 బిలియన్ జీబీ డేటా వినియోగం జరిగిందని డేటా గణాంకాలు చెబుతున్నాయి. ఒకవేళ ప్రతి జీబీపై రూ.1 పన్ను విధించినట్లయితే ప్రభుత్వం దాదాపు రూ. న22,900 కోట్ల వేస్తున్నారు.ప్రస్తుతం మొబైల్ రీఛార్జిలపై 18% జీఎస్టీ అమలులో ఉంది. డేటా వినియోగంపై పన్ను విధిస్తే ఇది వినియోగదారులకు “రెట్టింపు దెబ్బ” అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పన్ను ప్రతిపాదన వెనుక రెండు ప్రధాన లక్ష్యాలు ఉన్నాయి: ఒకటి ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచడం, మరొకటి యువత, పిల్లలలో పెరుగుతున్న స్క్రీన్ అడిక్షన్ సమస్యను నియంత్రించడం. అయితే, డేటా వినియోగంపై పన్ను విధించడం సాంకేతికంగా పెద్ద సవాలు అని, దీనిని అమలు చేయడం కష్టమని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, స్టార్టప్‌లు కూడా దెబ్బతినే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డూ)కు సెప్టెంబర్ 30 నాటికి ఈ అంశంపై పూర్తి నివేదిక సమర్పించమని ఆదేశాలు జారీ అయ్యాయి.

# పాన్ కార్డు ఉన్నవారికి కొత్త రూల్స్.



భారతదేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించేందుకు పాన్ కార్డు తప్పనిసరి. ఆర్థిక లావాదేవీలకు పాన్ కార్డు అందించాల్సి ఉంటుంది. ఇది లేకపోతే పెద్ద మొత్తంలో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు నిర్వహించలేరు. అందుకే పాన్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలి. ఉద్యోగంలో చేరాలన్నా, బ్యాంక్ అకౌంట్ తెరవాలన్నా, ఇక్ కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేయాలన్నా, బ్యాంకులో రూ.లక్ష పైబడి డిపాజిట్ లేదా విత్ డ్రా చేయాలన్నా పాన్ అవసరం. ఇక పెద్ద మొత్తం ఖర్చు చేసి ఆస్తి కొనాలన్నా దీని అవసరం ఉంటుంది. ఇక స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలన్నా పాన్ కార్డు ఉపయోగపడుతుంది.ఈ లావాదావీలకు పాన్ తప్పనిసరిమీ పాన్ కార్డు ఆధారంగా ఐటీ శాఖ మీపై నిఘా ఉంచుతుంది. ఇటీవల ఆదాయపు పన్ను శాఖ పాన్ నిబంధనల్లో మార్పులు చేసింది. కొన్ని లావాదేవీలకు దీనిని తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది. రూ.20 లక్షలపైబడి ఆస్తి కొనుగోలు, అమ్మకాలకు పాన్ తప్పనిసరిగా అందించాలి. ఇక రూ.2 లక్షలకుపైబడి విలువైన ఆస్తులు లేదా సేవలను కొనుగోలు చేసేందుకు పాన్ తప్పనిసరి చేశారు. అలాగే రూ.లక్ష కంటే ఎక్కువ విలువైన షేర్ల అమ్మకం, కొనుగోలుకు పాన్ అందించాలి. అలాగే రూ.5 లక్షల కంటే ఎక్కువ విలువైన కారు లేదా బైక్ కొనుగోలుకు పాన్ తప్పనిసరిగా అందించాల్సి ఉంటుంది. ఇక డీమ్యాట్ అకౌంట్ ఓపెన్ చేయడానికి కూడా అవసరం.పాన్ అందించకపోతే ఎలాంటి చర్యలు ఉంటాయి..?కొన్ని లావాదేవీలకు పాన్ అందించడం తప్పనిసరి. అయితే అందించనప్పుడు సదరు లావాదేవీలను ప్రాసెస్ చేయరు. పాన్ ఉపయోగించి లావాదేవీలు చేసినప్పుడు టీడీఎస్, టీసీఎస్, ఆర్థిక లావాదేవీల నివేదిక (ఎస్ఎఫ్టీ), వార్షిక సమాచార నివేదిక (ఏఐఎస్) వంటి ప్లాట్‌ఫామ్‌లలో నమోదు చేయవచ్చు.వ్యక్తి ప్రకటించిన ఆదాయానికి, వారి ప్రధాన ఆర్థిక లావాదేవీలకు మధ్య వ్యత్యాసం ఉంటే ఐటీ శాఖ నోటీసులు పంపి వివరణ కోరే అవకాశం ఉంటుంది. ఇక తప్పుడు పాన్ కార్డు వివరాలు లేదా నకిలీ పాన్ కార్డు అందిస్తే రూ.10 వేల జరిమానా విధిస్తారు. ఇక ఇన్‌కమ్ ట్యాక్ డిపార్ట్‌మెంట్ నుంచి అదనపు పరిశీలన వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. ఇక పన్ను క్రెడిట్‌లను పొందడంలో ఇబ్బందులు, రికార్డులలో వ్యత్యాసాలు వంటి ఇబ్బందులు రావొచ్చు. ఐటీ శాఖ డేటా అనలిటిక్స్



# తన చేతిపై టాటూ సీక్రెట్ రివీల్ చేసిన నటి ప్రగతి

ప్రముఖ నటి ప్రగతి తన టాటూ వెనుక ఉన్న ఆసక్తికరమైన, వ్యక్తిగత కథను వెల్లడించారు. సాధారణంగా సెలబ్రిటీలు ఫ్యాషన్ కోసం టాటూలు వేయించుకోవడం చూస్తుంటాం. కానీ, ప్రగతి చేతిపై ఉన్న టాటూ వెనుక ఒక ప్రత్యేకమైన, భావోద్వేగమైన కారణం ఉంది. చిన్నతనంలో వేయించిన వ్యాక్సినేషన్ కారణంగా ప్రగతి చేతిపై తీవ్రమైన సెప్టిక్ అయ్యింది. దీనివల్ల ఆమె చేతిపై ఒక పెద్ద కాలియ గాయం లాంటి మచ్చ ఏర్పడింది. ఈ మచ్చ ఆమెకు చాలా కాలం అసౌకర్యాన్ని కలిగించింది. మచ్చను చూసిన ప్రతి ఒక్కరూ "ఇక్కడ ఏమైంది? ఎలా అయ్యింది?" అని పదే పదే అడగడం వల్ల ఆమె మానసికంగా ఇబ్బంది పడ్డారు. ఇటువంటి ప్రశ్నలను తప్పించుకోవడానికి ఆమె తరచుగా జాకెట్‌లు ధరించాల్సి వచ్చేది. తన వ్యక్తిత్వాన్ని వదిలేసి, ఆ మచ్చ గురించే అందరూ అడగడం ఆమెను కలచివేసింది. ఈ అసౌకర్యాన్ని అధిగమించడానికి, ఆ మచ్చను శాశ్వతంగా కప్పిపుచ్చడానికి ప్రగతి టాటూ వేయించుకోవాలని నిర్ణయించుకున్నారు. టాటూ వేయించుకున్న తర్వాత ఆమె జీవితంలో ఒక పెద్ద మార్పు వచ్చింది. ఎవరైతే గతంలో మచ్చ గురించి అడిగేవారో, వారే ఇప్పుడు "చాలా బాగుంది, ఇట్స్ సో కూల్, ఇట్స్ సో నైస్" అని ప్రశంసించడం ప్రారంభించారు. ఈ టాటూ ఇప్పుడు ప్రగతికి ఒక కొత్త గుర్తింపును ఇచ్చింది. తన జుట్టు తన ఐడెంటిటీ అయినట్టే, ఈ టాటూ కూడా తన మేజర్ ఐడెంటిటీలలో ఒకటిగా మారిందని ఆమె సంతోషంగా చెప్పారు. ఒక సాధారణ ఐడియా తన జీవితాన్ని, ఇతరుల అభిప్రాయాన్ని ఏ విధంగా మార్చివేసిందో ప్రగతి ఈ సందర్భంగా వివరించారు.ఇక ఫిట్‌నెస్ అంటే త గురించి అడిగేవారో, వారే ఇప్పుడు "చాలా బాగుంది, ఇట్స్ సో కూల్, ఇట్స్ సో నైస్" అని ప్రశంసించడం ప్రారంభించారు. ఈ టాటూ ఇప్పుడు ప్రగతికి ఒక కొత్త గుర్తింపును ఇచ్చింది. తన జుట్టు నకు ఎంతో ఇష్టమని ప్రగతి వెల్లడించారు. తాను చాలా పెద్ద ఫుడ్డీనని, బాగా తింటానని ఒప్పుకున్నారు. అయితే, ఇంత తిన్నా బరువు పెరగకుండా ఎలా ఉండగలుగుతున్నారనే ప్రశ్నకు సమాధానంగా, జీవితంలో అన్నింటికీ సమతుల్యత అవసరమని ప్రగతి వివరించారు. కేవలం తినకుండా ఉండటం, కడుపు మాడ్చుకోవడం సరైన పద్ధతి కాదని ఆమె అన్నారు. తిండిని ఆస్వాదిస్తూనే, దానికి తగిన శారీరక శ్రమ చేయడం, వ్యాయామం చేయడం ప్రధానమని ఆమె సూచించారు. తిండి తినకుండా, కడుపు మాడ్చుకుని వ్యాయామం చేస్తే అనారోగ్యంగా కనిపిస్తారని ప్రగతి అభిప్రాయపడ్డారు. జీవితాన్ని ఆనందంగా గడపడానికి, చక్కగా వండుకుని తినడం, ఎంజాయ్ చేయడం, అలాగే వ్యాయామం చేయడం -- ఇవన్నీ ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ మధ్యకాలంలో మదర్ క్యారెక్టర్స్ వేసేవారు కూడా హీరోయిన్లతో పోటీ పడాల్సిన అవసరం లేదని, కానీ వారి పాత్రలకు కాంప్లిమెంట్ అవ్వాలని ప్రగతి పేర్కొన్నారు.

# ఇటు హీరోయిన్‌గా అటు లాయర్‌గా

సినీ పరిశ్రమలో చాలా మంది హీరోయిన్స్ వేరే ఫీల్డ్స్?లో చదువుకుని అనుకోకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినవారే. కొందరు డాక్టర్.. మరికొందరు లాయర్.. ఇంకొందరూ ఇంజనీరింగ్ చదువుతూనే ఫ్యాషన్ పై ఆసక్తితో ఇండస్ట్రీలోకి వస్తారు. ఓవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు తాము కోరుకున్న కలలవైపు అడుగులు వేస్తుంటారు. ఉదాహరణకు తెలుగులో సాయి పల్లవి, శ్రీలీల వంటి హీరోయిన్స్ ఓవైపు ఎంబీబీఎస్ చదువుతూనే మరోవైపు హీరోయిన్లుగా రాణించారు.ఇక ఇప్పుడు ఓ హీరోయిన్ కూడా అటు లాయర్ గా ఉన్నత చదువులు చదువుతూ ఇటు వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటుంది. ఇంతకీ ఎవరా హీరోయిన్ అనుకుంటున్నారా ?.. తనే మాళవిక శర్మ. మాళవిక శర్మ.. ముంబైకి చెందిన ఈ బ్యూటీ బ్యాచిలర్స్ లా చదువుతున్న సమయంలోనే నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. ఇక వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుక ంటూ ముందుగా కొన్ని యాడ్స్ చేసింది.ఇక ఇప్పుడు ఓ హీరోయిన్ కూడా అటు లాయర్ గా ఉన్నత చదువులు చదువుతూ ఇటు వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటుంది. ఇంతకీ ఎవరా హీరోయిన్ అనుకుంటున్నారా ?.. తనే మాళవిక శర్మ. మాళవిక శర్మ.. ముంబైకి చెందిన ఈ బ్యూటీ బ్యాచిలర్స్ లా చదువుతున్న సమయం లోనే నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. ఇక వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటూ ముందుగా కొన్ని యాడ్స్ చేసింది.ముంబైలోని రిజ్వి లా కాలేజీలో చదివిన మాళవిక.. క్రిమినాలజీ స్పెషలైజేషన్ బ్రాంచ్ లో లా చేసింది. లా చేస్తున్న సమయంలోనే మాస్ మాహారాజా రవితేజ సరసన నేల టికెట్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఇక ఈసినిమాతో తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఆ తర్వాత రెడ్, కాఫీ విత్ కాదల్ సినిమాల్లో మెరిసింది. అయితే ఈ ముద్దుగుమ్మకు ఆశించిన స్థాయిలో మాత్రం గుర్తింపు రాలేదు.ముంబైలోని రిజ్వి లా కాలేజీలో చదివిన మాళవిక.. క్రిమినాలజీ స్పెషలైజేషన్ బ్రాంచ్ లో లా చేసింది. లా చేస్తున్న సమయంలోనే మాస్ మాహారాజా రవితేజ సరసన నేల టికెట్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఇక ఈసినిమాతో తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఆ తర్వాత రెడ్, కాఫీ విత్ కాదల్ సినిమాల్లో మెరిసింది. అయితే ఈ ముద్దుగుమ్మకు ఆశించిన స్థాయిలో మాత్రం గుర్తింపు రాలేదు.కానీ ఇప్పుడిప్పుడే సౌత్ ఇండస్ట్రీలో ఈ బ్యూటీకి అవకాశాలు వస్తున్నాయి. ఇటీవలే గోపిచంద్ సరసన భీమా సినిమాలో కనిపించింది. ప్రస్తుతం సుధీర్ బాబు సరసన హరోంహర సినిమాలో నటిస్తుంది.ఓవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు లాయర్ గా ఉన్నత చదువులు చదివి లాయర్ అయ్యింది.






# లారెన్స్ కాంచన 4లో స్టార్ హీరోయిన్.?

ఇంత అందమైన దెయ్యమా..! హారర్ సినిమాలకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగులో హారర్ నేపథ్యంలో విడుదలైన సినిమాలన్నీ దాదాపు సూపర్ హిట్స్ గా నిలిచాయి. ఇక రాఘవ లారెన్స్ తెరకెక్కించిన కాంచన సినిమా అయితే ప్రేక్షకులను విపరీతంగా భయపెట్టింది. అప్పటివరకు వచ్చిన హారర్ సినిమాలను బీట్ చేస్తూ లారెన్స్ తెరకెక్కించిన కాంచన సిరీస్ మంచి విజయాలను అందుకున్నాయి. మొదటిగా ముని సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు లారెన్స్.. తమిళ్ లో తెరకెక్కిన ఈ సినిమా తెలుగులోనూ విడుదలై హిట్ అయ్యింది. ఆతర్వాత వచ్చిన ముని 2: కాంచన సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు లారెన్స్. ఆతర్వాత వచ్చిన ముని 3: గంగ సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఈ మూడు సినిమాలకు దర్శకత్వం వహించడంతో పాటు హీరోగానూ నటించి మెప్పించారు రాఘవ లారెన్స్.ప్రస్తుతం లారెన్స్ ముని 4: కాంచన 4తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పనులు శరవేంగా జరుగుతున్నాయి. అయితే ఈ సినిమాలో నటించిన హీరోయిన్ గురించి గత కొంతంకాలంగా సోషల్ మీడియాలో వార్తలు తెగ వినిపిస్తున్నాయి. స్టార్ హీరోయిన్ కాంచన 4 సినిమాలో దెయ్యంగా కనిపించనుందని టాక్ వినిపించింది. అలాగే హీరోయిన్ పూజా హెగ్డే కాంచన 4 సినిమాలో దెయ్యంగా నటిస్తుందని జోరుగా ప్రచారం జరిగింది.కానీ ఇప్పుడు మరో హీరోయిన్ పేరు తెర పైకి వచ్చింది. ఆమె ఎవరో కాదు క్రేజీ స్టార్ నయనతార. ఇండస్ట్రీలో లేడీ సూపర్ స్టార్ గా దూసుకుపోతున్న నయనతార కాంచన 4లో నటించనుందని తెలుస్తుంది. ఇటీవలే చిత్రయూనిట్ ఆమెను

# జ్యోతికతో ప్రేమలో పడడానికి కారణం ఆ సినిమానే.



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తమిళంతోపాటు తెలుగులోనూ విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్నాడు. గతంలో సూర్య ఓ తన అభిమానులకు తమ వ్యక్తిగత జీవితం, ప్రేమ ప్రయాణం, కుటుంబ విశేషాల గురించి పంచుకున్న విషయాలు ఇప్పుడు మరోసారి వైరలవుతున్నాయి.. ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న ఈ ఇంటర్వ్యూలో సూర్య, జ్యోతికల అద్భుతమైన ప్రేమకథ, వారి కూతురు దియా గురించి చెప్పిన విషయాలు ఎంతో ఆకట్టుకున్నాయి. జ్యోతికతో తన తొలి పరిచయం 1999లో పూవెల్లం కెట్టుపార్ చిత్రం సెట్‌లో జరిగిందని సూర్య వెల్లడించారు. ఇది జ్యోతికకు మొదటి తమిళ చిత్రం కాగా, సూర్యకు నాల్గవది. దర్శకుడు వసంత్ వారిని ఒకరికొకరు పరిచయం చేశారని, వారి మొదటి షాట్ కూడా ఎంతో ప్రత్యేకమైనదని సూర్య గుర్తుచేసుకున్నారు. ఆ షాట్‌లో వారు చేతులు పట్టుకొని మార్చ్ పాస్ట్ చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఆ రోజు చేతులు కలిసిన వారిద్దరు, ఇప్పుడు జీవితాంతం తోడుగా ఉన్నారని సంతోషంగా చెప్పారు. తమ జీవితాల్లో వసంత్ పాత్రకు ఎప్పటికీ కృతజ్ఞులమని, ఆయనే తమను కలిపారని సూర్య పేర్కొన్నారు.ప్రేమ ఎలా వికసించింది..వారి మధ్య ప్రేమ ఎలా మొదలైందని అడిగినప్పుడు, అది ఒక ప్రక్రియ అని, తాము ఎప్పుడు ప్రేమలో పడ్డామో ఖచ్చితంగా తెలియదని సూర్య అన్నారు. తమ మొదటి రెండు చిత్రాలలో తాము ఎక్కువగా మాట్లాడుకోలేదని, అప్పట్లో జ్యోతిక తనకంటే పెద్ద నటి అని, ఆమె చాలా విజయవంతమైందని సూర్య అన్నారు. ఆ తర్వాత రెండు, మూడు సంవత్సరాల గ్యాప్ వచ్చిందని, ఆ తర్వాత కాక కాక చిత్రం కోసం మళ్లీ కలిశామని చెప్పారు. ఈ చిత్ర సమయంలోనే వారి మధ్య స్నేహం మరింత బలపడి ప్రేమగా మారిందని సూర్య తెలిపారు. తాను జ్యోతికకు పెద్ద అభిమానినని, వారి బంధం స్నేహం నుండి ప్రేమగా మారి, ఇప్పుడు జీవితాంతం కలిసి ఉన్నామని వివరించారు.సంవత్సరాలుగా యూట్యూబ్?ను షేక్ చేస్తున్న లవ్ సాంగ్.. అమ్మాయిలు పిచ్చెక్కిపోయారువివాహం తర్వాత వారి బంధంలో వచ్చిన మార్పుల గురించి మాట్లాడుతూ, జ్యోతికలో ఎటువంటి మార్పు లేదని, తాను మాత్రం చాలా మారిపోయానని సూర్య పేర్కొన్నారు. తాను గతంలో చాలా నిశ్శబ్దంగా, సంయమనంతో ఉండేవాడినని, ఇప్పుడు చాలా బిజీ అయ్యానని, కుటుంబంతో గడపడానికి సమయం లేదని జ్యోతిక తరచుగా చెబుతుందని అన్నారు. ఈ విషయాన్ని మార్చుకోవడానికి ప్రయత్నిస్తున్నానని చెప్పారు. జ్యోతిక అద్భుతమైన భార్య, తల్లి అని, తమ కూతురు దియాను 24 గంటలు చూసుకుంటుందని సూర్య ప్రశంసించారు. తమ కూతురు దియా పేరు ఎలా వచ్చిందో కూడా సూర్య పంచుకున్నారు. వారు ఒక చిన్న, అర్థవంతమైన పేరును కోరుకున్నారని

# ఆ సినిమాకు అప్పుడే 4 కోట్ల కలెక్షన్స్



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు దర్శకుడు కె. రాఘవేంద్ర రావు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్‌లో అత్యంత కీలకమైన అడవి రాముడు చిత్రం గురించి, ఆనాటి సినీ వాతావరణం గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. జ్యోతి వంటి లేడీ ఓరియెంటెడ్ చిత్రాల తర్వాత, మాస్ కమర్షియల్ చిత్రం తీయాలనే ఆలోచనతో అడవి రాముడు వైపు మొగ్గు చూపినట్లు తెలిపారు. ఆ సినిమా అప్పట్లో వివరించారు. ఎన్టీఆర్ వంటి లెజెండరీ నటుడిని ఒక మాస్ పాత్రలో చూపించడానికి తానెలా ఆలోచించాడో రాఘవేంద్ర రావు వివరించారు. ఎన్టీఆర్ కనిపించగానే పూలు, హారతులు వేసే అభిమానుల మధ్య, ఏనుగుపై వస్తే ఎలా ఉంటుందనే ఆలోచనతో గజారోహణ సన్నివేశం రూపుదిద్దుకుందని చెప్పారు.అటవీ అధికారిగా కాకుండా, మొదట సాధారణ మనిషిగా వచ్చి అడవిలోని గిరిజనులతో కలిసి వారి గొప్పదనాన్ని తెలుసుకునే పాత్రను ఎందుకు ఎంచుకున్నారో వివరించారు. "కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు" అనే పాట సృష్టించి, తద్వారా గిరిజనుల ఆత్మవిశ్వాసాన్ని

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com